జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

బహుజనులు అంటే ఎవరు..?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ ఎస్టీ.ఎస్సీ .బీసీ ఓసి కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 368 విశాఖపట్నం గురువారం 22 సెప్టెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై ...

దద్దరిల్లిన అసెంబ్లీ..

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై ఏపీ అసెంబ్లీ దద్దరిల్లింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని జగన్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ పేరు తీసేసి. 'వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ 'గా మార్చాలని తీర్మానించుకుంది. ఇందుకు వీలుగా యూనివర్సిటీ చట్టాన్ని సవరిస్తూ ఆరోగ్యశాఖ ప్రతిపాదనలను సైతం తయారు చేసింది. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా ఈ విషయం బయటకు వచ్చింది. గత రాత్రే ఆన్‌లైన్‌లో మంత్రులకు ఈ సవరణలను పంపి, కేబినెట్ అనుమతి కూడా తీసేసుకున్నట్టు సమాచారం. బుధవారం శాసనసభలో ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు..

ఎన్టీఆర్ జోహార్... ఎన్టీఆర్ అమర్ రహే..

అసెంబ్లీ సభా ప్రాంరభంతోనే టీడీపీ సభ్యులు ఆందోళన ప్రారంభించారు. నినాదాలతో హోరెత్తించారు. ఎన్టీఆర్ పేరును ఎలా మారుస్తారంటూ ప్రశ్నించారు. పోడియంను చుట్టుముట్టి గందరగోళం సృష్టించారు. టీడీపీ సభ్యులు పోడియం వద్ద నుంచి వెనెక్కి వచ్చి అడగాలని మంత్రి అంబటి) సూచించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చే బిల్లును వెనెక్కి తీసుకోవాలంటూ టీడీపీ సభ్యులు పట్టుబట్టారు. ఎన్టీఆర్ జోహార్... ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

రతన్ టాటాకు కీలక పదవి

న్యూఢిల్లీ : టాటా సన్స్ చైర్మన్ ఎమిరిటస్ రతన్ టాటా పీఎం-కేర్స్ ఫండ్ ట్రస్టీగా నియమితు లయ్యారు. **(మిగతా 2లో..)**

సెప్టెంబరు 27 నుంచి సుప్రీం కోర్టు ..

విచారణల ప్రత్యేక్ష ప్రసారం

దిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కీలక విచారణలను ఇకపై ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించనుంది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ యు.యు.లలిత్ ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబరు 27 నుంచి రాజ్యాంగ ధర్మాసన విచారణలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణలను దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా చూడొచ్చు. **(మిగతా 2లో..)**

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుకు...

శాసనసభ ఆమోదం

చంద్రబాబుతో పోలిస్తే ఎన్టీఆర్ పై తనకే గౌరవం ఎక్కువ.. శాసనసభలో సీఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు..

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మారుస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అసెంబ్లీని కుదిపేసింది. ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నా.. ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. వైఎస్సార్ హెల్త్ వర్సిటీగా మారుస్తూ సెప్టెంబర్ 21వ తేదీ బుధవారం శాసనసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ ప్రవేశపెట్టిన బిల్లును శాసనసభ ఆమోదించింది. అధికార పార్టీ సభ్యులు మాట్లాడిన తర్వాత.. సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈబిల్లుపై సభలో మాట్లాడారు. ఎన్టీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడేవారు దేశంలోనే ఉండరని అన్నారు. ఎన్టీఆర్‌పై చంద్రబాబు నాయుడు కంటే తనకే ఎక్కువ గౌరవని.. తాను ఎప్పుడూ ఎన్టీఆర్‌ను ఒక్కమాట కూడా అనలేదని అన్నారు. ఎన్టీఆర్ పేరు తీసుకుంటే చంద్రబాబుకు నచ్చదని, చంద్రబాబు పేరు తీసుకుంటే పైనున్న ఎన్టీఆర్‌కు నచ్చదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వెన్నుపోటు పొడవకపోయి ఉంటే ఎన్టీఆర్ ఎక్కువ కాలం సీఎంగా ఉండేవారని అన్నారు. చంద్రబాబు ఎప్పటికీ సీఎం అయ్యేవారు కాదంటూ సీఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచింది చంద్రబాబే: దివంగత ఎన్టీఆర్ అంటే తనకెంతో గౌరవమన్నారు. అనవసరంగా గొడవలు చేసి.. టీడీపీ సభ్యులు సభ నుంచి వెళ్లిపోవడం దురదృష్టకరమని, వాళ్లు కూడా ఈ చర్చ సందర్భంగా ఉండి ఉంటే బాగుండేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే తనకు ఎలాంటి కోపం లేదని, ఒకరకంగా.. ఎన్టీఆర్‌కు చంద్రబాబునాయుడు కంటే జగన్‌మోహన్‌రెడ్డినే ఎక్కువ గౌరవం ఇస్తాడని, ఏపొద్దు కూడా ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భం లేదని గుర్తు చేశారు. పైగా ఎన్టీఆర్ మీద తనకు ఆప్యాయతే ఉందని, ఆయన్ని అగౌరవ పరిచే కార్యక్రమూ నా తరపున ఏనాడూ జరగబోదని సీఏం సభకు తెలిపారు. నందమూరి తారకరామారావు అని పలకడం చంద్రబాబు నాయుడికి నచ్చదని, అదే చంద్రబాబు నోట వెంట నందమూరి తారకరామారావు అనే మాట **(మిగతా 6లో..)**

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ కు ఏం సంబంధం?:చంద్రబాబు



అమరావతి: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించాలని నిర్ణయించడం జగన్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని తెదేపా పూర్తిగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా మారుస్తూ బుధ వారం సవరణ బిల్లును శాసనసభలో ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సవరణ (2022) బిల్లును వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ట్వీట్ చేశారు..

ఏ ముఖ్యమంత్రీ ఈ ఆలోచన చేయలేదు..

"వైద్యవిద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986లో ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం 1998లో మా ప్రభుత్వ హయాంలో ఆ సంస్థకు ఆయన పేరు పెట్టాం. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యూనివర్సిటీ పేరును మార్చాలని వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రీ ఆలోచన చేయలేదు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఆయన పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితం. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని జగన్ ప్రభుత్వం.. ఉన్న వాటికే పేర్లు మార్చుతోంది.
(మిగతా 6లో..)

నరేంద్ర మోదీ చెప్పిందే కరెక్ట్..

భారత ప్రధానిపై ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రశంసలు..



ఉక్రెయిన్ : ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన శాంతి సందేశం సరైనదేనని ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యయేల్ మాక్రాన్ ప్రశంసించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 77వ సమావేశంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మోదీ పుతిన్‌కి ఇచ్చిన సందేశం సరైనదేనని అన్నారు. ఇది యుద్ధానికి సరైన సమయం కాదు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం పశ్చిమ దేశాలపై ప్రతీకారం తీర్చుకోవడానికి లేదా వ్యతిరేకించడానికి సరైన సమయం కాదని, మనమంతా సమిష్టిగా మన సార్వభౌమాధికారాలను కాపాడుకుంటూ సవాళ్లను ఎదర్కొనే సమయం అని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ హితువు పలికారు. ఇదే విషయంపై ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యయేల్ మాక్రాన్ మాట్లాడుతూ నరేంద్ర మోదీని ప్రసంశలతో ముంచెత్తారు. యుద్ధానికి ఇది సమయం కాదని నరేంద్రమోదీ చెప్పిన మాటలు అక్షరసత్యం. ఈ యుగం పశ్చిమ దేశాలపై ప్రతీకారం తీర్చుకోవడమో లేదా తూర్పునకు మద్దతుగా వారిని వ్యతిరేకించడమో కాద, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటోన్న సవాళ్లను సమష్టిగా పరిష్కరించుకోవాల్సిన సమయం. అందుకే ఇప్పుడు మనమంతా ఓ కొత్త ఒప్పందం చేసుకోవాల్సిన అవసరముంది. ఆహారం, జీవ వైవిధ్యం, విద్యను సమానంగా అందించేలా సమర్థమైన ఒప్పందాన్ని తయారుచేసుకోవాలని మాక్రాన్ పేర్కొన్నారు. ఒకరినొకరు అడ్డుకోవడం కాదు.. పరస్పర ప్రయోజనాల కోసం సంకీర్ణ చర్యలు చేపట్టాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు పిలుపునిచ్చారు. **(మిగతా 6లో..)**

Dr. P.Paramasivan
AP State Vice President, PARS

Birthday Greetings From
Apsc welfare Association and PARS
M.Thyagaraju, General secretary
Sangeetham Subramanyam,Treasurer
D.Raghuram, Vice president
J.komaleswari,Vice President,
T.krishna Murthy,Joint secretary,
V Dwaraka babu, Pars chandragiri Incharge
N Charan, Tirupathi Rural Incharge
V. Aadhi Lakshmi,V. Bhagya lakshmi

ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడంపై కొడాలి నాని రాజీనామా చేయాలి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చడంపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కో ఆర్డినేటర్ శిష్టా లోహిత్ డిమాండ్ చేశారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడలో శిష్టా లోహిత్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరును మార్చి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటగలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాను విభజించి చిన్న జిల్లాకు ఎన్టీఆర్ పేరును పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లాను తామే ఏర్పాటు చేశామని చెప్పుకునే సీఎం జగన్ అదే జిల్లాలో ఎన్టీఆర్ వర్సిటీని మార్చడమేంటని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పేరును ప్రజలకు దూరం చేయాలనే కుట్రకు సీఎం జగన్ తెర తీశారని అన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుతో ఈ కుట్ర బట్ట బయలైందన్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మార్చగలరేమో గాని ప్రజల గుండెల నుండి మాత్రం చెరిపివేయలేరన్నారు. ఎన్టీఆర్ పేరును మార్చడంపై తెలుగుజాతి యావత్తు దిగ్భ్రాంతికి లోనైందని చెప్పారు. అధికార భాషా సంఘం చైర్మన్ పద్మశ్రీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఎంతో మనస్తాపానికి గురై పదవులకు రాజీనామా చేశారని తెలిపారు. ఎన్టీఆర్ ను ఆరాధ్య దైవంగా కొలిచే గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని స్పందించాలని, లేకుంటే అతని నిజ స్వరూపాన్ని గుడివాడ నియోజకవర్గ ప్రజలే అర్థం చేసుకుంటారన్నారు. ఎన్టీఆర్ పై కొడాలి నానికి ఉన్నది కపట ప్రేమ అని రాష్ట్ర ప్రజలకు తేటతెల్లమవుతుందన్నారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు అన్యాయం చేశారంటూ ఎమ్మెల్యే కొడాలి నాని పదే పదే విమర్శలు చేస్తూ వస్తున్నారన్నారు. అదే ఎన్టీఆర్ పేరును తొలగిస్తూ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని కొడాలి నాని ఏ విధంగా సమర్ధిస్తారని ప్రశ్నించారు. చంద్రబాబును విమర్శిస్తూ ఆయనపైకి ఎన్టీఆర్ అభిమానులను కొడాలి నాని ఉసిగొల్పుతూ వస్తున్నారని తెలిపారు. కొడాలి నాని చూపుతున్న కపట ప్రేమను ఎన్టీఆర్ అభిమానులు అర్థం చేసుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలోనే గుడివాడ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. గుడివాడ ప్రాంత ప్రజలకు వరంగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియం పేరును కూడా మార్చి వైఎస్సార్ పేరు పెట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు. జగన్ తో కుమ్మక్కై ఎన్టీఆర్ స్టేడియం పేరును మార్చాలని ప్రయత్నిస్తే తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి తిప్పికొడతామని హెచ్చరించారు. ఎన్టీఆర్ ను ప్రత్యక్ష దైవంగా చెప్పుకునే లక్ష్మీపార్వతి కూడా రాజీనామా చేయాలన్నారు. ఎన్టీఆర్ పేరును మార్చి అవమానించిన వైసీపీ ప్రభుత్వంలో లక్ష్మీపార్వతి ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. కారణజన్ముడు ఎన్టీఆర్ పేరును హెల్త్ వర్సిటీకి కొనసాగించాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ ప్రాంతానికి ఎన్టీఆర్ జిల్లా పేరు పెట్టి గౌరవించామని చెప్పుకునే సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కేంద్రంతో సన్నిహితంగానే ఉంటోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడి ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించాలన్నారు. అప్పుడే సీఎం జగన్మోహనరెడ్డి చెప్పుకుంటున్నట్టుగా ఎన్టీఆర్ కు తగిన గౌరవం ఇచ్చినట్టుగా భావిస్తామని శిష్టా లోహిత్ అన్నారు.

కామన గరువు వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజులపూడి మురళీకృష్ణ

అమలాపురం (ప్రజాపాలన) :అమలాపురం రూరల్ మండలం కామనగరువులో గ్రామకమిటిసమావేశం గ్రామ కమిటీ సమావేశం రాజులపూడి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంనకు ముఖ్య అతిథిగా అమలాపురం జడ్పీటీసీ శ్రీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ హాజరయినారు. ఈ సమావేశం లో వైస్సార్సీపీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి నాయకులు అందరి సమక్షంలో వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజులపూడి మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ , కార్యదర్శి గా రాయుడు శ్రీను మరియు16 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ కమిటీని సభ్యులు ను పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో చిక్కం నూరిబాబు,ములవర్తి శ్రీను,రాజులపూడి నాగేశ్వరవు,వెండు త్రీమూర్తులు,బడుగు త్రీమూర్తులు,సంసాని వెంకటేశ్వరవు,సంసాని అబ్బు,గుత్తుల శ్రీను,చోల్లంగి శ్రీను,కుమ్మరి శ్రీను,పందిరి సుబ్బరాజు,పితాని శేఖర్,కండికట్ల రవి కుమార్,వేముల రాజారావు,పితాని రమణ,కామన అప్పారావు గారు,దాకే బాబీ, తదితరులు పాల్గొన్నారు .

రతన్ టాటాకు కీలక పదవి

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్, లోక్‌సభ మాజీ ఉప సభాపతి కరియ ముండా కూడా ట్రస్టీలుగా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించింది. ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, పీఎం-కేర్స్ ఫండ్‌లో అంతర్భాగం కావాలని నూతన ట్రస్టీలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వాగతించినట్లు తెలిపింది. ప్రధాని మోదీ మంగళవారం పీఎం-కేర్స్ ఫండ్ ట్రస్టీల బోర్డు సమావేశాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నిధితో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఈ సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో రతన్ టాటా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు.

సెప్టెంబరు 27 నుంచి సుప్రీం కోర్టు ..

విచారణల ప్రత్యేక్ష ప్రసారం

(మొదటి పేజీ తరువాయి)

సీజేఐ జస్టిస్ లలిత్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం ఫుల్ కోర్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే సుప్రీంకోర్టు విచారణలను ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. తొలుత రాజ్యాంగ ధర్మాసన విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయనున్నారు. ఆ తర్వాత అన్ని ధర్మాసనాల విచారణలను కవర్ చేయనున్నారు. ప్రస్తుతానికి కొన్ని రోజుల పాటు యూట్యూబ్‌లో వీటిని టెలికాస్ట్ చేయాలని నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రత్యక్ష ప్రసారాల కోసం త్వరలోనే సుప్రీంకోర్టు సొంత ప్లాట్‌ఫామ్‌ను తయారుచేసుకోనుందని తెలిపాయి. ఇటీవల, దేశ చరిత్రలో తొలిసారిగా సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేసిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి. రమణ పదవీ విరమణనుపురస్కరించుకుని ఆగస్టు 26న ప్రత్యేకంగా సమావేశమైన సెరిమోనియల్ ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా వెబ్ కాస్టింగ్ చేశారు. అయితే, కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆచరణలోకి రాలేదు. సర్వోన్నత న్యాయస్థానం విచారణలను ప్రత్యక్ష ప్రసారం చేయాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ సహా పలువురు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అప్పట్లో కోర్టు సానుకూలంగా ఉత్తర్వులు వెలువరించింది. కానీ, దాన్ని అమలు చేయడంలో జాప్యం జరిగింది. తాజాగా వచ్చేవారం నుంచి లైవ్ స్ట్రీమింగ్‌ను ఆచరణలో పెట్టనున్నారు.

బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి గా శివపూర్ణయ్య, బట్టా బాస్కర్ లుగా ఏకగ్రీవంగా ఎన్నిక: బిసిఇఎఫ్

గుంటూరు: బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ ఎ.పి రాష్ట్ర అధ్యక్షులుగా గుంటుపల్లి శివపూర్ణయ్య,(గుంటూరు) ప్రధాన కార్యదర్శి గా బట్టా భాస్కర్ (తిరుపతి) ఆర్దిక కార్యదర్శి గా కట్టెబోయిన నరసింహారావు (గుంటూరు) లను ఎన్నిక చేసినందున వారికి అభినందనలు తెల్పుతున్నట్లు గుంటూరు జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మేకల సుబ్బారావు, శివనాగేశ్వరావు,లు ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు నందలి తాలుకా కార్యలయం నందలి రాష్ట్ర ఫెంక్షనర్లు సమావేశం నందు రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశం నకు రాష్ట్ర అధ్యక్షుడు సాదం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎన్నిక అధికారిగా రమణయ్య ,పరిశీలనలు గా ప్రసాద్, తులసీరామ్ వహించారన్నారు. రాష్ట్ర కార్యవర్గం వివరాలు. గౌరవ అధ్యక్షుడు పి.వి రమణయ్య, అధ్యక్షుడు :- గుంటుపల్లి శివపూర్ణయ్య,ప్రధాన కార్యదర్శి గా బట్టా భాస్కర్,అర్దిక కార్యదర్శి గా కట్టెబోయిన నరసింహారావు,ఉపాధ్యక్షులుగా,శ్రీ ఉండవల్లినివాసరావు,శ్రీ ఎ.శ్రీనివాసరావు,యస్.కె మస్తాన్ వలి,ఆర్. సాంబయ్య, తొరటినివాసరావుఆర్గనైజింగ్ సెక్రటరీగా దేవళ్ల బాలయ్య,సెక్రటరీలుగా బి.వి రమణ,ఎ.శ్రీ ధర్,జి.సౌరమ్మ,శ్రీ మట్లే బాలరాజు. జాయింట్ సెక్రటరీగావేంకటేశ్వర్లు, యన్.సతీష్ కుమార్, కాస వెంకట రమణ మూర్తి,గౌరవ సలహా మండలి కన్వీనర్ గా సాదం సత్యనారాయణ, ఆలా వేంకటేశ్వర్లు, కన్నా మాస్టర్,శ్రీ ఇ.తులసీరామ్,డి.దేవప్రసాద్ రావు లను వ్యవస్థాపక అధ్యక్షుడు గా మేడిపి వెంకట ప్రసాద్ లను ఎన్నుకోబడిన ట్లు మేకల సుబ్బారావు తెలిపారు.

నక్కజిత్తుల చంద్రబాబు రాజకీయ ఉచ్చులో బీ.సీ.లు దూరంగా ఉండండి

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : వై.యస్.ఆర్. కాంగ్రెస్ విజయవాడ తూర్పు నియోజకవర్గలి బి.సీ సమన్వయ కర్త రంగబాబు ఈ రోజు విజయవాడ గుణదల వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ మాట్లాడుతూ పెత్తనం మీకు ,,పనులు బీ.సీ.లకా చంద్రబాబు,మీకు అధికారం ఉన్నప్పుడు ఈ బీ.సీ లు కనపడరు.ఏమ్ బహుజనుల ఆత్మగౌరవం నిలబెట్టావని మళ్ళీ ఈ బీ.సీ డ్రామాలు మొదలు పెట్టారు చంద్రబాబులి అని అన్నారు.లిబీ.సీ.లను ఎన్టీఆర్ పేరు అడ్డుపెట్టుకొని ఆర్థికంగా ,సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కింది మీరు కాదా సమాదానం చెప్పాలన్నారు. మీరు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇంత అన్యాయం చేసి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని బీ.సీ.మీటింగ్ లు పెడుచున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారులి.ఇంకా మీ మోసకారి మాటలు బీ.సీ.లు నమ్మే పరిస్థితి లేదన్నారు.మా బీ.సీ.ల రాజకీయ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి తెలుగు దేశం పార్టీనే అని ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి మళ్ళీ మిమ్మల్ని రాజకీయ సమాధికి మేము సైతం రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య ఉద్యమం చేస్తామన్నారు.నేడు గౌరవనీయ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి పాలనలో గ్రామ సచివాలయవ్యవస్థతో,,గడప వద్దకే పరిపాలన అందిస్తూ,,అర్హులైన ప్రతి లబ్దిదారునికీ వాలంటరీ వ్యవస్థ ద్వారా గుర్తిస్తూ ,,ఆత్మగౌరవంతో,,యాభై శాతం రిజర్వేషన్ లతో,,ఆర్థికంగా ప్రభుత్వ కాంట్రాక్టులలో బాగస్వాములను చేస్తూ,,సామాజికంగా ప్రతి వృత్తి దారులకు చేయూతను అందిస్తూ,,రాజకీయంగా నామినేటెడ్ పదవులే కాకుండా శాసనసభ,, శాసనమండలి,, మంత్రివర్గంలో సైతం సమాన అవకాశాలు కల్పిస్తున్న నాయకుడి చారిత్రక పరిపాలనలో సంతోషంగా ప్రజలు ఉంటే మీ మీటింగ్ లు,,సమావేశాలతో ఏమీ ఉపయోగం లేదనే విషయం గమనించాలన్నారు.

24న విజయవాడలో జరుగుతున్న బహిరంగ సభను విజయవంతం చేయండి:

సీపీఎం పార్టీ వినుకొండ పట్టణ కమిటీ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): కేంద్రంలోని .నరేంద్రమోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడలో జరుగుతున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ వినుకొండ పట్టణ కమిటీ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాజకీయ ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పట్టణంలోని సుందరయ్య నగర్, లెనిన్ నగర్, వికలాంగుల కాలనీ, రెడ్డినగర్, హనుమాన్ నగర్, విష్ణుకుండినగర్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, మాస్టిన్ కాలనీ, సీతయ్య నగర్, వెన్నపూస వాగుకాలని, ఇందిర నగర్ లలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాపితంగా నిత్యావసర ధరలు మూడు రెట్లు పెరిగాయని అన్నారు. పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరాలు పెరిగిపేదలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే వీటిని అదుపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. జీరో అకౌంట్ల లో 15లక్షల వేస్తానని, అవినీతి డబ్బును రబడతానాని ఒక్క రూపాయి కూడతీసుకు రాకుండా ప్రజలను మొసంచేసారని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలైనా కనీసం 80 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. విభజన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. విభజన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమకూర్చుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న బహిరంగ సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసరావులు పాల్గొని ప్రసంగిస్తారని కావున ఈ బహిరంగ సభకు ప్రజానీకమంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాసంఘం జిల్లా అధ్యక్షురాలు రంజాన్ బి, తిరుమల లక్ష్మీ, ముని వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, బుజ్జి, కోటయ్య, మదర్ వలి పాల్గొన్నారు.

టిడ్కో ఫ్లాట్ల కమిషనర్ సంపత్ కుమార్ వివరణ

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21:. 60 ఏళ్లు దాటిన టిడ్కో ఫ్లాట్ల లబ్ధిదారులకు బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయడం సాధ్యం కానీ దృష్ట్యా, ప్రత్యామ్నాయంగా వారసుల పేర్లు లేదా కుటుంబ సభ్యుల పేర్లపై కో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. వారసులు, కుటుంబ సభ్యులు లేని పక్షంలో ఫ్లాట్ల లబ్ధిదారులు తప్పనిసరిగా నవంబర్ నెలలోపు విడతల వారీగా పురపాల సంఘానికి ఫ్లాట్ల బకాయి నగదును, చెల్లించిన తర్వాతే ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ చేసి అప్పగించడం జరుగుతుందని కమిషనర్ సంపత్ కుమార్ స్పష్టం చేశారు.

క్లిక్2ప్రొటెక్ట్ సూపర్‌ని ప్రారంభించిన హెచ్డీఎఫ్సీ లైఫ్

HDFC Life Sar utha ke jiyo!

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్డీఎఫ్సీ లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ క్లిక్2ప్రొటెక్ట్ సూపర్‌ను ప్రారంభించింది. ఇది రక్షణ అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరణను అనుమతిస్తూ, ఎంచుకున్న ప్రయోజనాలు, ప్లాన్ ఎంపికలకు మాత్రమే చెల్లించేలా ఉంటుంది. క్లిక్2ప్రొటెక్ట్ సూపర్ అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత, సహజమైన రిస్క్ ప్రీమియం, సేవింగ్స్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. లైఫ్ కవర్‌ని మార్చడం, పాలసీ వ్యవధిని పొడిగించడం, ప్రమాదవశాత్తు మరణం, ప్రాణాంతక అనారోగ్యానికి కవరేజీని పొందడం వంటి బహుళ సౌలభ్యాలను అందిస్తుంది. తద్వారా మునుపెన్నడూ లేని విధంగా నిజమైన స్వేచ్ఛను అందిస్తుంది. లైఫ్, లైఫ్ ప్లస్, లైఫ్ గోల్ అనే మూడు ప్లాన్ ఎంపికల నుండి అవసరాలకు సరిపోయే కవర్‌ని ఎంచుకోవచ్చని హెచ్డీఎఫ్సీ లైఫ్ చీఫ్ యాక్చురీ శ్రీనివాసన్ పార్థసారథి పేర్కొన్నారు.

ఈనెల 25న దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 25న భీమనవారిపేటలోని వి కన్వెన్షన్ సెంటర్ నందు జరగనుంది. 2021-22 సంవత్సరానికి సంబంధించి పరిపాలనా నివేదికను ఆమోదించుట, నికర లాభనష్టాలను పరిశీలించడం, 2022-23 సంవత్సరానికి సంబంధించి బ్యాంక్ బడ్జెట్ ను ఆమోదించటం సహా పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చ జరుగును. కావున బ్యాంకు ఖాతాదారులు, షేర్ హెూల్డర్లు, ఋణ గ్రహీతలు తమ తమ బ్యాంకు గుర్తింపు కార్డులతో తప్పక హాజరుకావలసినదిగా కోరడమైనది.

ప్రజాపాలన పత్రికను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ HRD సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు కు అందించిన, అయినవిల్లి మండల పత్రిక ప్రతినిధి. నేరేడుమిల్లి వినయ్ కుమార్

అయినవిల్లి: సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:బహుజనుల రాజ్యాధికారం సాధించాలనే ముఖ్య లక్ష్యసాధనలో బాగంగా ముందు కు సాగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రచురణ అవుతున్న,ప్రజాపాలన . ఈ పత్రిక ద్వారా సమాజంలో జరిగే ప్రతీసంఘటన పత్రిక ద్వారా చైతన్య పరచవచ్చని తద్వారా సమాజానికి సేవచేయ చేసే అవకాశం వచ్చిందని , పత్రికా విలేఖరిగా ప్రజాపాలన మొదటి ప్రతిక అయినవిల్లి మండలంలో దళిత రత్న నేదునూరి వీర్రాజుకు, మరియు జిల్లా బిసి నాయకులు, మట్టపర్తి రామారావు, డాక్టర్ కారెం రవితేజా, మాలమహానాడు నాయకులు గిడ్లవెంకటేశ్వరావు మరియు అయినవిల్లి మండలం లోని ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ ప్రతిక ప్రతినిధి వినయ్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ ఏస్సీసెల్ ఉపాద్యక్షుడు సవరపు శ్రీనివాసస్, మీ సేవ మండల నాయకులు యాళ్ళ శ్రీనివాసరావు,శానపల్లి లంక తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఉపాద్యక్షులు కుంచే అభి రామ్, కుంచే బాలాజీ,కుంచే జనార్దన్ తదితుర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ స్పోక్స్ పర్సన్‌గా కాశి చంద్రమౌళి



అమలాపురం(ప్రజాపాలన) :ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ స్పోక్స్ పర్సన్ గా కాశి చంద్రమౌళి ని నియమించినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రామేశ్వరం లో జరిగిన ఏ. ఐ. సి. పి. ఓ. జాతీయ సమ్మేళనం ముగించుకుని మంగళవారం విజయవాడ మీదుగా వెళ్తున్న జాతీయ అధ్యక్షులు హరిశంకర్ శుక్లా సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సురేష్ కాట్రగడ్డ నియామక పత్రం అందించినట్టు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహిస్తున్న జాతీయ మరియు రాష్ట్ర అధ్యక్షులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వినియోగదారుల హక్కుల పరిర్షణ చట్టం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ తనకు అప్పగించిన బాధ్యలను నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

తగరపువలసలో రక్తదాన శిబిరం

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి శివ దలాయి: నీడి వెల్ఫేర్ మరియు ఒ ఎస్ జి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో కీర్తి శేషులు ఆదిమూలం రామారావు జ్ఞాపకార్థం శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరి మరియు మణికంఠ ఫుడ్ కోర్టుల వారు సంయుక్తంగా తగరపువలస లో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. తగరపువలసలో శ్రీ మణికంఠ ప్రాసెసింగ్ యూనిట్ లో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో రక్త దాతలకు శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరి వారు గొడుగులు మరియు పళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా తలసేమియా చిన్నారులకు రక్తం చాలా అవసరమని, ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరి మరియు మణికంఠ ఫుడ్ కోర్టు అధినేతలు ఆదిమూలం నాగరాజు, ఆదిమూలం సత్యనారాయణ లతో పాటు ఒ ఎస్ జి ఫౌండేషన్ ప్రతినిధులు శివ దలాయి, అరవింద్, యుగంధర్,రవి ,అనంత్,తరుణ్ మరియు భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు గంటా నూకరాజు, సన్నీ కాళ్ళ, వెంపాడ శ్రీనివాస రెడ్డి, సూర్య శ్రీనివాస్ ముసునూరి, కొత్తా రామకృష్ణ, బసవ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టేలర్ హైస్కూలులో ప్రపంచ శాంతి దినోత్సవం

నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రపంచ శాంతిదినోత్సవం సందర్భంగా బుధవారం కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని టేలర్ హైస్కూలులో విద్యార్థినీ విద్యార్థులచే శాంతి ప్రతిజ్ఞ చేయించి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, కాపు వనితా క్లబ్ రీజియనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, ఆహింసాయుతంగా జీవితాన్ని కొనసాగించాలన్నారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు వలవల సావిత్రి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేలర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ట్రెజరర్ రంగినీడి భరణి, జాయింట్ సెక్రటరీ బండి స్వర్ణలత, వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి నళిని, సభ్యులు కంబాల వెంకటలక్ష్మి, పుప్పాల ఉషాకమల్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు తగదు

భీమవరం, సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుగా మార్చవద్దని తెదేపా పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన పట్టణ సమన్వయకమిటీ అత్యవసర సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు పేరుతొ నెలకొల్పిన అత్యాధునిక వసతులు కలిగిన హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుకోసం క్యాబినెట్ కమిటీ ఆన్లైన్ సమావేశంలో అనుమతితో అసెంబ్లీలో బిల్లు పెట్టడాన్ని విమర్శించారు. పేరు మార్పు ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు సామాన్య ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు చల్లబోయిన సుబ్బారావు, మైలాబత్తుల ఐజాక్ బాబు, చెల్లబోయిన గోవింద్, మద్దుల రాము, పంతం వెంకటసతీష్, కటికల పల్లారావు, పామర్తి వెంకటరామయ్య, సతివాడ హరిబాబు, మరపట్ల శ్యాంబాబు పాల్గొన్నారు.

గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును అందజేసిన సర్పంచ్ విజయలక్ష్మి



అమలాపురం సెప్టెంబర్ 21(ప్రజా పాలన): గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ ఏరియాలో పల్లెపాలెం అంగన్వాడి నందు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదగా గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎన్ అనంతలక్ష్మి, సచివాలయం మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారుస్తూ వైయస్సార్ యూనివర్సిటీ గా నామకరణం

బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్: 21.చేస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు లినారా చంద్రబాబు నాయుడులి పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసి తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు . జాతీయ స్థాయిలో పోరాటం చేసి హెల్త్ యూనివర్సిటీ సాధించి,దానిని అభివృద్ధి చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదే. ఎన్టీఆర్ గారి మీద గౌరవం ఉంది అందుకే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేశామని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి దీనికి ఏమి సమాధానం చెబుతారు.రాజ్యాంగబద్ధంగా అసెంబ్లీలో చర్చ జరపకుండా ఇలా దొంగతనంగా బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఏముంది అని ప్రశ్నించారు.నాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ జిల్లాగా ఉన్న కడప పేరు మార్చలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు కొత్తగా ఏర్పాటు చేసిన పార్కులకు,స్టేడియలకు పార్టీలకతీతంగా ముఖ్య నాయకులు అందరి పేర్లు పెట్టారు.తక్షణమే ఆ బిల్లు ను రద్దు చేసి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీ నిధులు దొంగతనంగా మళ్లించడమే కాకుండా ఇప్పుడు పేరు మార్చడానికి సిద్ధమైన ఈ వైసీపీ ప్రభుత్వనికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నరేంద్ర వర్మ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

యన్,టి,ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ జగన్, విడదల రజనీ దిష్టి బొమ్మలు తగలబెట్టిన టీడీపీ నాయకులు

సత్తెనపల్లి ప్రజాపాలన :ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు జగన్ నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఈ రోజు సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద సి,యం, జగన్, వైద్య శాఖ మంత్రి విడదల రజనీల దిష్టి బొమ్మలు తగలబెట్టిన టీడీపీ నాయకులు, అనంతరం వారు మాట్లాడుతూ 36 సంవత్సారాల క్రితం అన్న యన్టీఆర్ కట్టించిన యూనివర్సిటీ, ఆయన చనిపోయిన తరువాత 26 ఏళ్ల క్రితం చంద్రబాబు గారు పెట్టిన ఎన్టీఆర్ పేరు మార్చడం సిగ్గు చేటని టీడీపీ నాయకులు మండిపడ్డారు. జగన్ రెడ్డి నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని కొత్త ప్రాజెక్టులు కట్టటం చేత కాక గతంలో ఎప్పుడో 36 సంవత్సరాలక్రితం ప్రజా బంధువు, మహానుభావుడు యన్టీఆర్ కట్టించిన యూనివర్సిటీకి పేరు మార్చటం , అన్న యన్,టి,ఆర్ కు పుట్టిన బిడ్డకు జగన్ రెడ్డి పేరు పెట్టినట్టు ఉంది అని టీడీపీ నాయకులు ఏద్దేవా చేశారు,తెలుగు వాడు ఎవ్వడూ ఈ చర్యను హర్షించడన్నారు. జగన్ రెడ్డి నీకు దమ్ము వుంటే కొత్తగా యూనివర్సిటీలు కట్టించి, నీ అయ్య పేరు, నీ అమ్మ పేరు, నీ పేరు పెట్టుకో అంతే కానీ ఉన్న యన్టీఆర్ పేరు మార్చే అర్హత నీకు లేదు, "ఎన్టీఆర్ పేరు తీసేయడానికి ఎన్ని గుండెలు. అసెంబ్లీలో మంద బలం ఉంటే సరిపోదు. ప్రజలకు మంచి చేయాలనే సద్బుద్ధి వుండాలి, సొమ్ము ఒకడిది..సోకు మరోకడిదిగా ఉంది జగన్ రెడ్డి నీతీరు. గతంలో హెల్త్ యూనివర్సిటీ నిధులు పక్క దారి పట్టించావు. ఇప్పుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్ఆర్ పేరు పెడుతున్నావా జగన్ రెడ్డి!ఇలాంటి ప్రజా వ్యతిరేక పనులు మనుకొకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని టీడీపీ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, రాజుపాలెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొలముల సైదా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, పాకాలపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు తోరటి వెంకట్రావు, రాంబో బుడే, కొల్లు రామ మల్లేశ్వరరావు, సయ్యద్ కిరోసిన్ సైదా, దారా ముసలయ్య, శ్రీహరి, గణపవరం కోటి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గమైన చర్య :మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

TELUGU DESAM PARTY
తెలుగుదేశం పార్టీ

నందిగామ సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించడంపై మా జీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్ర ఆగ్రహానికి గుర య్యారు ఈ విషయం మీద పత్రికా ముఖంగా ఆమె మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ప్రతిష్టా త్మ కంగా హెల్త్ యూనివర్సిటీని అన్న నందమూరి తా రకరామారావు ఏర్పాటు చేశారన్నారుఎన్టీఆర్ పేరు తొలగింపుపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే సిగ్గుపడాలి. విష జ్వరాలు, రోగాలు వచ్చి ప్రజలు ఇబ్బంది పడు తుంటే కళ్ళు ఉండి పట్టించుకోని ఈ గుడ్డి వైసీపీ ప్రభు త్వం ఉన్న పేర్లను తొలగించి వాళ్ళ పేర్లు పెట్టుకోవా లని చూస్తున్నారన్నారుహెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలి. లేనిపక్షంలో దీ నిపై తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగమా మజాకా...!



వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):ఏ సామాన్య మానవుడు కైనా ప్రభుత్వం ఉద్యోగం అంటే ఎంతో ప్రేమ,టైమ్ ప్రకారం విధి నిర్వహణ,నెల ఫస్ట్ కాగానే ఏకౌంట్ లో జీతం ఇంత కంటే మానవుడికి ఏమి కావాలి, ఉన్నతచదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసేవారు చాలా మంది ఉన్నారు...కాని ప్రభుత్వ ఉద్యోగం అందరినీ వరించదు, ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వారు విధి నిర్వహణలో,కార్యాలయాల్లో వారి ప్రవర్తన హుందాగా ఉండాలి, కాని నూజండ్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ గా డిప్యూటేషన్ పై మాచర్ల నియోజకవర్గం దుర్గి నుంచి వచ్చి ఇక్కడ నెల రోజులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సర్వేయర్ తను విధులు నిర్వహించే గదిలో రికార్డులు ఉంచే టేబుల్ పై కాళ్లు పెట్టి విధులు నిర్వహిస్తుండటంతో అతని తీరుపట్ల మండలం నుంచి పని కోసం ఆఫీసు కు వచ్చే ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నాడు. తహసీల్దార్ కార్యాలయంనకు ప్రజలు అతని గది వద్దకు పనులు నిమిత్తం వచ్చినా తను మాత్రం టేబుల్ పై నుంచి కాళ్లు తీయకపోవడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలువస్తున్నారనే కనీస మర్యాద కూడా లేదని అంటున్నారు.ఈ సంఘటన పై సర్వేయర్ ను వివరణ అడగ్గా అనారోగ్య కారణంగా కాళ్లు టేబుల్ మీద పెట్టుకున్నానని అందులో తప్పు ఏముందంటూ సమాధానం చెబుతున్నారు.

ఎట్టకేలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా గా మార్చిన సచివాలయ బోర్డు

ప్రజాపాలన కథనం తో మారిన బోర్డు


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ
గ్రామ సచివాలయము
ఒడలరేవు
అల్లవరం మండలం,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

అమలాపురం(ప్రజాపాలన) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామ సచివాలయం బోర్డు ఇంకా కోనసీమ జిల్లా గానే దర్శనం ఇస్తుందని మంగళవారం ప్రజాపాలన దినపత్రిక తో కథనం రావడంతో ఎట్టకేలకు బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా బోర్డు మార్చారు.బోర్డు మార్చారుగాని పర్మినెంట్ గా బోర్డు పెట్టాలనిపలువురు గ్రామస్తులు కోరుతున్నారు.ప్రజా పాలన దినపత్రికలో కథనం రావడంతో తాత్కాలికంగామార్చారని ఇది పూర్తిగా బోర్డు మార్చాలని పలువురు అధికారులు కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికి అయిన అధికారులు స్పందించినందుకు ఓడలరేవు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ ముఖ్యసలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నాతి శ్రీనివాసరావు టీమ్

అమలాపురం(ప్రజా పాలన): ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి శ్రీ పార్క్యాన్ గ్రాండ్ హోటల్ లో పి.కె టీమ్ తో జరిగిన డిజిటల్ వర్క్ షాప్ లో అమలాపురం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.మీటింగ్ అనంతరం ప్రభుత్వ ముఖ్యసలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం నుండి వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యస్.సి.సెల్ సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు.వారి టీమ్ సభ్యులు సబ్బతి సుజన్, బొంతు శ్రీను,బి.తేజ ,బాలు పాల్గొన్నారు

నాటుసారా పై గ్రామాల్లో అవగాహన సదస్సు

నాటు సారా నిర్మూలన
అవగాహన సదస్సు/ర్యాలీ
S.E.B స్టేషన్, మచిలీపట్నము

మచిలీపట్నం టౌన్:21 సెప్టెంబర్ ప్రజాపాలన: మచిలీపట్నం బుధవారం గ్రామాల్లో నాటుసారా నిర్మూలన, మారక ద్రవ్యాల వినియోగం పై ఎస్ఈబి మచిలీపట్నం స్టేషన్ ఎస్ఐ నందమాల లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం, పోసినవారి పాలెం ,పిండివారి పాలెం గ్రామాలలోనీ మహిళలకు,ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పల్లెలలో నాటుసారా రహిత గ్రామంగా మార్చడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని నాటు సారా విక్రయించడం చట్టరీత్యా నేరమని సారా విక్రయదారుల పై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. మత్తు కలిగించే మారక ద్రవ్యాల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించారు. చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు వెళ్లే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. యువతను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచి నాటు సారా రహిత గ్రామాలుగా మార్చడమే ఉన్నతాధికారులు లక్ష్యమని ఆమె అన్నారు గ్రామాలలో నాటుసారా తయారీ కేంద్రల సమాచారం తెలిసిన ఎడల ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 14500 లకు 24 గంటల్లో ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చుని అన్నారు. అనంతరం పంచాయితీ వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు


TV MASTER KEY NEWS FOR EQUALITY

Sub- అసెబ్లీ నియోజక వర్గం ఓనర్ -Reg

అంబేడ్కర్ టీవీ ఛానల్‌లో ఒక నియోజక వర్గానికి ఓనర్ కావాలి అంటే 100 మందితో ఒక్కొక్కరు 20వేల రూపాయల చొప్పున షేర్స్ తీసుకొనేటట్లు చేయగలిగితే వారిని అసెంబ్లీ ఓనర్‌గా ప్రకటించబడును. వారి షేర్స్ 5 సంవత్సరములకు Double అవుతుందని హామీ ఇస్తూ ఒప్పంద పత్రం ఇస్తున్నాం. ఆ నియోజకవర్గ వార్తలపై హక్కులు Free గా ఇస్తున్నాము.

ఈదేశం బాగుండాలని కోరుకొనే అన్ని కులాలు వారు అర్హులే.

అంబేడ్కర్ ఆశయం నెరవేర్చటమే మా ధ్యేయం .

మీరు కూడా ఓనర్ కండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేరుద్దాం?..

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 22, సెప్టెంబరు 2022

ప్రభుత్వంలో విలీనమైనా మారని ఆర్‌టిసి కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు

ప్రభుత్వంలో విలీనమైతే కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి అందర్నీ రెగ్యులరైజ్ చేస్తుందని కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పైగా వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, కాంట్రాక్టర్ వ్యవస్థ ఉండదని పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి పదేపదే చెప్పారు. అది నిజమే అనుకున్నాం. తీరా అధికారంలోకి వచ్చాక కొన్ని డిపార్ట్‌మెంట్లలో పనిచేసే కార్మికులను ఎ.పి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ సర్వీసెస్ (ఆప్కాస్) పెట్టి అందులో విలీనం చేశారు. ఆర్టీసీలో సైతం "ఆప్కాస్"కు దరఖాస్తు చేసుకోండని చెప్పారు. ఇంతలో కోవిడ్ మహమ్మారి రావడంతో పెట్టుకున్న కాగితాలను చెత్తబుట్టలో వేశారు. ఆర్టీసీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్టు కార్మికులను కూడా ఆప్కాస్‌లో విలీనం చేయలేదు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు కాంట్రాక్టు కార్మికులను ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదు ?ఎపిఎస్ఆర్టీసీలో 18 రకాల పనులలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పదమూడు వేల మంది పని చేస్తున్నారు. వై.ఎస్.ఆర్.సి.పి అధికారంలోకి వచ్చాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి పిటిడి (పబ్లిక్ ట్రాన్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్)గా పేరు మార్చారు. పిటిడి కాకముందు 51,488 మంది కార్మికులు ఉంటే...విలీనం తర్వాత 64 వేల మందికి లాభం చేకూరుతుందని నివేదిక పేర్కొంది. అంటే ఇందులో పనిచేసే కాంట్రాక్టు కార్మికులంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారతారని అర్థం. ప్రభుత్వంలో విలీనమైతే కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి అందర్నీ రెగ్యులరైజ్ చేస్తుందని కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పైగా వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, కాంట్రాక్టర్ వ్యవస్థ ఉండదని పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి పదేపదే చెప్పారు. అది నిజమే అనుకున్నాం. తీరా అధికారంలోకి వచ్చాక కొన్ని డిపార్ట్‌మెంట్లలో పనిచేసే కార్మికులను ఎ.పి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ సర్వీసెస్ (ఆప్కాస్) పెట్టి అందులో విలీనం చేశారు. ఆర్టీసీలో సైతం "ఆప్కాస్"కు దరఖాస్తు చేసుకోండని చెప్పారు. ఇంతలో కోవిడ్ మహమ్మారి రావడంతో పెట్టుకున్న కాగితాలను చెత్తబుట్టలో వేశారు. ఆర్టీసీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్టు కార్మికులను కూడా ఆప్కాస్‌లో విలీనం చేయలేదు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు కాంట్రాక్టు కార్మికులను ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదు? అన్నదే మన ముందున్న ప్రశ్న. రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన సేవలు, అందించాల్సిన మౌలిక సదుపాయాలలో చాలా కీలకమైనవి విద్య, వైద్యం, రవాణా. నేడు ఈ మూడింటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. వాస్తవానికి ఈ మూడు రంగాల్లో పనిచేసే కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రభుత్వం ప్రజలకు మేలుజేస్తున్నదని చెప్పుకోవడం దురదృష్టకరం. హాస్పిటళ్లను మూడు ముక్కలు చేసి ముగ్గురు కాంట్రాక్టర్ల వ్యవస్థను పెట్టారు. కనీస వేతనం రూ.16,000 ఇస్తున్నట్లు జీవో ఇచ్చి కేవలం రూ.11,200 మాత్రమే అమలు చేస్తున్నారు. మిగిలిన డబ్బులు ఎవరు జేబులోకి వెళ్తున్నాయో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి.రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసి యాజమాన్యం ఇంకో అడుగు ముందుకేసి ఏ డిపార్ట్‌మెంట్లలో లేనివిధంగా ఆర్టీసీ కార్మికులను ఐదుగురు, 10 మంది, 20 మంది, 50 మంది చొప్పున విడగొట్టి కాంట్రాక్టర్లకు అప్పగించాయి. రాజుల సొమ్ము రాళ్ల పాలైనట్టు ఆర్టీసి సొమ్ము కాంట్రాక్టర్ల పాల్జేస్తున్నారు. ఆర్టీసీలో అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, డిఇఓ, స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ. 6,500 నుండి రూ.11 వేలు మాత్రమే జీతం చెల్లిస్తున్నారు. 2006లో ఇచ్చిన జీవోలే ఇప్పటికీ అమలవుతున్నాయి. ధరలకు అనుగుణంగా అప్పటి జీతంపై ప్రతి ఆరు నెలలకొకసారి డీఏ పెంచుతూ సర్క్యులర్ వస్తున్నది. దాని ప్రకారం చూసినట్లయితే అన్‌స్కిల్డ్ కార్మికునికి నెలకు రూ.10,341, సెమీ స్కిల్డ్ కార్మికునికి రూ.12,213, స్కిల్డ్ కార్మికునికి రూ. 14,986, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.11,277, అటెండర్లకు రూ.10,341 ఇవ్వాలి. కానీ కాంట్రాక్టర్లు ఒక్కో కార్మికుడి నుండి రూ.1700 నుండి రూ.3000 వరకు మింగేస్తున్నారు. ఇఎస్ఐ, పి.ఎఫ్ గ్రాట్యుటి వంటివి సక్రమంగా అమలు కావడం లేదు. సఫాయి కార్మికులకు ఇచ్చే సర్క్యులర్ ప్రకారం జీతాలు ఇవ్వడం లేదు. కార్మికులకు పని ప్రదేశంలో ఎటువంటి ప్రమాదాలు జరిగినా కాంట్రాక్టర్లకు, యాజమాన్యాలకు సంబంధం లేదంటారు. ఆర్టీసీ సర్క్యులర్ ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని డిపో స్థాయి అధికారి నుండి అమరావతిలో ఉండే పై అధికారి వరకు కార్మికులు మొరపెట్టుకున్నా మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. కాంట్రాక్టర్లను సర్క్యులర్ ప్రకారం జీతాలు ఇవ్వండని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారు. బెదిరింపులకు లొంగకుండా కార్మికులు నిరసనలకు దిగితే అధికారుల్లో చలనం వచ్చి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోతారు. కానీ శాశ్వత పరిష్కారం మాత్రం చూపరు. 2021లో చేసిన పోరాటాల వలన రూ.500 నుండి రూ.1000 వరకు కాంట్రాక్టర్లు జీతాలు పెంచక తప్పలేదు. కార్మికుల ఐక్యత వలనే ఆ మాత్రం జీతమైనా పెంచుకోగలిగాం. సర్క్యులర్‌లో ఉన్న మొత్తం జీతం ఇచ్చే వరకు పోరాటాన్ని ఐక్యంగా కొనసాగించాలి. ఆర్టీసిని ప్రైవేట్‌పరం చేసే దృష్టితో ప్రభుత్వం ఉంది గనుక కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయదు. అలాగని ఆప్కాస్‌లో కూడా కలపదు. ఇది అసలు రహస్యం.ఆర్టీసీలో హైర్ బస్సు డ్రైవర్లు (అద్దె బస్సు డ్రైవర్లు)కు యాజమాన్యాలు నెలకు రూ.12 వేలు మాత్రమే జీతం ఇస్తున్నాయి. 2019లో చేసుకున్న వేతన ఒప్పందాన్నే అమలు చేస్తున్నాయి. వీరికి ఇఎస్ఐ, పి.ఎఫ్ అమలు చేయాలని అగ్రిమెంట్లో పేర్కొన్నా కాంట్రాక్టర్లు, ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకునే పరిస్థితి లేదు. కోవిడ్‌లో ఉపాధి పోయినా ఆర్థికంగా ఎవరూ ఆదుకోలేదు. కార్మికులతో కొత్త వేతన అగ్రిమెంట్ చేసుకోవాల్సి వున్నా యాజమాన్యాలు చొరవ చూపటం లేదు. ఆర్టీసీ పర్మెనెంట్ డ్రైవర్లు కొరతగా ఉండటం వలన యాజమాన్యం 'ఆన్ కాల్ డ్రైవర్స్' పేరుతో అనేకమంది డ్రైవర్లను రిక్రూట్ చేసింది. వాస్తవానికి రిటైరైన వారితో పని చేయించుకోవాలనుకుంది. కానీ వారెవరూ రాకపోవడంతో హైర్ బస్ యాజమాన్యం ఇచ్చే వేతనం కంటే ఎక్కువని అనేక మంది సీనియర్ డ్రైవర్లంతా ఇందులో దరఖాస్తు చేసుకొని జాయిన్ అయ్యారు. వీరికి రోజుకు రూ. 800 జీతం. డిపార్ట్‌మెంట్ నుండి కాల్ వస్తేనే డ్యూటీ. లేదంటే ఆరోజు కూలి లేనట్టే. కాల్ కోసం ఎదురు చూడాలి. ఇంకో పనిలో చేరడానికి కూడా ఆస్కారంలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరు డైలీ వేజ్ కార్మికులే. వీరు డ్యూటీలో ఉన్నప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరిగినా వీరిదే బాధ్యత. బస్సు డేమేజీ అయినా, ఎదుటి బండికి, వ్యక్తులకు ఏం జరిగినా వీరే డబ్బులు పెట్టుకోవాలి. ఇచ్చిన కిలోమీటర్లు వరకూ తిరగాలి. మధ్యలో ఆగిపోతే రూ.800 జీతం రాదు. కాలేజీ బస్‌లకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు డ్యూటీ చేస్తే రూ. 600 మాత్రమే ఇస్తారు. వీరు స్కిల్డ్ కార్మికులు. బయట ఉద్యోగాలు లేక తప్పనిసరి పరిస్థితిలో ఇక్కడ పనిచేయాల్సి వస్తున్నది. వీరికిచ్చే కిలోమీటర్ల దాటి వెళితే ఒక నిమిషానికి రూ. 1.82 పైసలు ఓటీ చెల్లించాలి. కానీ అమలు కాదు. వీరికి ఉచిత బస్సు సౌకర్యం లేదు. వీరు సొంత డబ్బుతోనే ప్రయాణం చేయాలి, డ్యూటీకి రావాలి. ఆర్టీసి పిటిడిగా మారింది గానీ వీరికి ఉద్యోగ భద్రత, వేతనాల్లో ఏమాత్రం మార్పు లేదు.

నేరమే అధికారంగా మారుతోందా?

'ఓబుళాపురం అక్రమ మైనింగ్‌కు సంబంధించి గాలి జనార్దన్ రెడ్డిపై కేసు 12 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని సిబిఐ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరం. ఒక నేరానికి సంబంధించి అసలు విచారణే సాగకపోవడం న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే' అని జస్టిస్ ఎం.ఆర్. షా, కృష్ణ మురారిలతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ వ్యాఖ్యానించింది. దేశంలో న్యాయవ్యవస్థ ఏ విధంగా పనిచేస్తున్నదో ఆ వాఖ్య స్పష్టం చేస్తోంది. అసలు విచారణ ఎందుకు ముందుకు వెళ్లడం లేదో చెబుతూ సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాల్సిందిగా సిబిఐ కోర్టు జడ్జిని సుప్రీంకోర్టు అసాధారణ రీతిలో ఆదేశించింది. దేశంలోని న్యాయమూర్తులు అందరూ తమ ముందున్న కేసుల విచారణ శీఘ్రగతిన ఎందుకు సాగడం లేదో సీల్డ్ కవర్లలో నివేదికలు ఇస్తే, వాటిని చదివినప్పుడు కళ్లు తిరిగే వాస్తవాలు బయటపడతాయనడంలో సందేహం లేదు. 2011లో ఓబుళాపురంలో అక్రమ మైనింగ్ ఆరోపణపై అరెస్టయిన గాలి జనార్దన్ రెడ్డి కేసుకు సంబంధించి ఆ రోజుల్లో పత్రికల్లో వార్తలు పుంఖానుపుంఖంగా వచ్చాయి. బెయిల్ పొందేందుకై న్యాయమూర్తులను జనార్దన్ రెడ్డి ప్రలోభపెట్టారనే విమర్శలు వచ్చాయి. తనకు రూ.40 కోట్ల మేరకు ముడుపులు ఇవ్వజూపారని నాగమారుతి శర్మ అనే న్యాయమూర్తి న్యాయస్థానానికే చెప్పారు. ఆ తర్వాత జనార్దన్ రెడ్డికి బెయిల్ ఇచ్చినందుకు పది కోట్లు లంచం తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన పట్టాభిరామారావు అనే మరో న్యాయమూర్తి అనుమానాస్పద స్థితిలో మరణించారు. గాలి బెయిల్‌కు సంబంధించి ముగ్గురు న్యాయమూర్తులను హైకోర్టు సస్పెండ్ చేయాల్సి వచ్చింది. పోనీ ఆ తర్వాతనయినా కేసు ముందుకు సాగిందా అంటే అదీ లేదు. డిశ్చార్జి, క్వాష్ పిటిషన్లంటూ నిందితులు రకరకాల పిటిషన్లు వేస్తూ విచారణను ఆలస్యం చేస్తున్నారని సిబిఐ తరఫు న్యాయవాది అడిషనల్ సొలిసిటర్ జనరల్ మాధవీ దివాన్ గత ఏడాది ఒక సందర్భంలో సుప్రీంకోర్టు ముందు వాపోయారు. 'ఈ కేసులో 300 మంది సాక్షులు ఉన్నారు. ఈ విధంగా విచారణ సాగుతూపోతే అది పూర్తయ్యేందుకు జీవితకాలం పడుతుంది. అందుకు మా క్లయింట్ గాలి జనార్దన్ రెడ్డి ఎందుకు నష్టపోవాలి' అంటూ ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంలో బలంగా వాదించారు. గాలి జనార్దన్ రెడ్డి తన స్వంత జిల్లా బళ్లారి వెళ్లేందుకు అనుమతి కూడా పొందారు. 'జనార్దన్ రెడ్డి అత్యంత శక్తిమంతుడు. ఆయన మూలంగా ఒక సిబిఐ న్యాయమూర్తి, మరో ఇద్దరు న్యాయమూర్తులు దెబ్బతిన్నారు. బళ్లారి వెళ్లేందుకు అనుమతిస్తే ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిన సాక్షులు ఎదురు తిరుగుతారు. మళ్లీ విచారణ ముందుకు సాగదు..' అని సిబిఐ చేసిన వాదనలు గాలికి కొట్టుకుపోయాయి. 2015లో గాలికి బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు ఇప్పుడు విచారణ ఎందుకు ముందుకు సాగడం లేదని సిబిఐ కోర్టును ప్రశ్నిస్తోంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ముందు ఇలాంటి కేసులు వచ్చినప్పుడల్లా దేశంలో న్యాయవ్యవస్థతో పాటు అనేక వ్యవస్థలు అపహాస్యం అవుతున్న విషయం స్పష్టమవుతుంది. తన తండ్రి, మాజీ ఎంపీ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి సిబిఐ విచారణ జరపాలని హైకోర్టు రెండేళ్ల క్రితం ఆదేశించినా ఇంతవరకూ దర్యాప్తు ఒక కొలిక్కి రాలేదని, దర్యాప్తు అధికారులు కూడా ప్రతికూల వాతావరణం ఎదుర్కొంటున్నారని ఆయన కూతురు డాక్టర్ సునీత సోమవారం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. ఈ దర్యాప్తును ఉన్నత న్యాయస్థానం నేరుగా పర్యవేక్షించాలని, కేసును ఆంధ్రప్రదేశ్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ పూర్తయ్యేందుకు ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేము.ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల సంఖ్య ఐదువేలకు చేరుకున్నదని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సర్వోన్నత న్యాయస్థానానికి నివేదికను సమర్పించారు. సుప్రీంకోర్టు ఎన్ని ఆదేశాలిచ్చినా, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నా పరిస్థితిలో మార్పు లేదని, పార్లమెంట్‌లోనూ, శాసనసభల్లోనూ నేరచరితులు పెరిగిపోతూనే ఉన్నారని ఆయన తన నివేదికలో వాపోయారు. 2011లోనే పబ్లిక్ ఇంటరెస్ట్ ఫౌండేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులపై ఆరోపణలు నమోదైన ఏడాదిలోపే అవినీతి కేసుల విచారణ జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2012లో వినోద్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో అవినీతికి సంబంధించిన కేసుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, ఎలాంటి వాయిదాలు వేయకుండా రోజు వారీ విచారణలు జరగాలని తెలిపింది. క్రింది కోర్టుల్లో విచారణ జరుగుతున్నప్పుడు క్రాస్ ఎగ్జామినేషన్ పేరుతోనో, మరో కారణంతోనో వాయిదాలు వేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. సాక్షులను ఒత్తిడి చేసేందుకు న్యాయమూర్తులే నిందితులకు సమయాన్ని ఇస్తున్నారని విమర్శించింది. లేని పోని కారణాలతో వాయిదాలు వేయడం విచారణనే హాస్యాస్పదం చేయడం లాంటిదని, చట్టబద్ధమైన పాలన (రూల్ ఆఫ్ లా)ను ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు ఆనాడే స్పష్టం చేసింది. 'న్యాయాన్ని ఒంటరిగా, అనాథగా వదిలివేయలేం' అని వ్యాఖ్యానించింది. నిందితుడు నేరానికి పాల్పడేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని న్యాయమూర్తి భావిస్తే వెంటనే నేరారోపణల్ని నమోదు చేయాలని, అందుకు వివరంగా కారణాలు కూడా పేర్కొనక్కర్లేదని 2014లో మరో కేసులో సుప్రీం కోర్టు తెలిపింది. అన్ని డిశ్చార్జి పిటిషన్లను ప్రత్యేక కోర్టు ఒకేసారి చేపట్టి రోజువారీ విచారణ జరిగేలా చూడాలని కూడా ఆదేశించింది. కాని ఈ ఆదేశాలు ఎందుకు అమలు కావడం లేదు?ఎంపీలు, ఎమ్మెల్యేలపై నేరారోపణలు ఉన్నప్పుడు క్రింది కోర్టులు ఏడాది లోపు దర్యాప్తు పూర్తి చేయకపోతే హైకోర్టుకు నివేదిక సమర్పించాలని 2014లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లోధా స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై కేసులను వేగవంతంగా పరిష్కరించాలని జస్టిస్ లోధా తర్వాత ప్రధాన న్యాయమూర్తులైన జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ కూడా వరుసగా చెబుతూనే వచ్చారు. కాని వారి ఆదేశాలు నీటిపై రాసిన రాతలయ్యాయి. విజయ్ హన్సారియా నివేదికల్లో నేరచరితులైన ప్రజా ప్రతినిధుల సంఖ్య పెరిగిపోతూనే ఉన్నది. వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయడం, న్యాయస్థానాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, కేసుల విచారణ ఆలస్యానికి కారణాలను సమీక్షించేందుకు పర్యవేక్షక కమిటీలు నియమించడం మొదలైన అంశాలపై కేంద్రం సుప్రీంకోర్టుకు ఎలాంటి ప్రతిస్పందనా తెలియజేయలేదు.అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లో ప్రజాప్రతినిధులపై 1339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కర్ణాటకలో ఎమ్మెల్యేలపై యావజ్జీవ శిక్ష పడదగ్గ కేసులు 58 ఉండగా, వాటిలో 14 కేసులు మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప పైనే ఉన్నాయి. కనీసం నాలుగు కేసుల్లో ఆయనకు పదేళ్ల జైలు శిక్ష పడవచ్చునని అమికస్ క్యూరీ తెలిపారు. గాలి జనార్దన్ రెడ్డిపై కూడా యావజ్జీవ శిక్ష పడదగ్గ ఎనిమిది కేసులు ఉన్నాయని, ఒక కేసులో ఆయనకు ఏడేళ్ల శిక్ష పడవచ్చునని ఆయన తెలిపారు. ఈ కేసులన్నీ ఎప్పుడు తేలాలి?దేశంలో సివిల్ కేసుల కంటే క్రిమినల్ కేసుల సంఖ్య ఎక్కువగా పెరిగిపోతున్నదంటే చట్టం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల గౌరవం కోల్పోతున్నవారి సంఖ్య పెరిగిపోతున్నదనే అభిప్రాయం నెలకొనడమేనని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ 'అనామలీస్ ఇన్ లా అండ్ జస్టిస్' పేరిట రాసిన ఒక పుస్తకంలో తెలిపారు. 'భారత దేశంలో అత్యధిక నేరాలు రిపోర్టు కావు, రిపోర్టు అయినప్పటికీ నమోదు కావు, నమోదయినప్పటికీ నిజమైన నిందితుడిని గుర్తించి, అరెస్ట్ చేసే బదులు అమాయకులను ఇరికిస్తారు. నిజమైన నిందితుడిని గుర్తించినప్పటికీ, చాలా సార్లు అతడిపై నేరారోపణలు జరగవు, నేరారోపణలు జరిగినప్పటికీ సరైన విధంగా విచారణ జరగదు. విచారణ జరిగినప్పటికీ శిక్ష పడదు. శిక్షపడినప్పటికీ సరైన విధంగా శిక్ష ఉండదు. నేరం రిపోర్టు చేసినప్పటి నుంచీ ఎఫ్ఐఆర్ నమోదు కావడం దర్యాప్తు జరగడం, నేరారోపణ జరగడం, విచారణ జరగడంలో ఎన్నో లోపాలుంటాయి. దీని వల్ల నేరస్థులు స్వేచ్ఛగా బయట తిరుగుతూ కనపడతారు' అని ఒక ప్రముఖ న్యాయవాది అన్న మాటల్ని జస్టిస్ రవీంద్రన్ ఉటంకించారు. భారత దేశంలో 'రూల్ ఆఫ్ లా' అనేది ప్రస్తుతం అత్యంత సవాళ్లను ఎదుర్కొంటోంది. పేదలు, అణగారిన వర్గాలు, ఆదివాసీలు వేల సంఖ్యలో జైళ్లలో ఏళ్లతరబడి మగ్గుతుండగా, పలుకుబడి గలవారు, ధనికులు, వేల కోట్ల మేరకు దేశాన్ని లూటీ చేసిన వారు ఎంత పెద్ద నేరాలకు పాల్పడినా తప్పించుకు తిరగడం స్పష్టంగా కనపడుతోంది. అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు ఈ పరిస్థితిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినా మళ్లీ యథాతథ స్థితి అమలు అవుతూనే ఉంటోంది. ఇందుకు కారణం పోలీసులు, సిబిఐ వంటి వ్యవస్థలు అధికారంలో ఉన్న వారి చేతుల్లో ఉండడమే. అయితే న్యాయవ్యవస్థ కూడా ప్రలోభాలకు అతీతం కాదని అనేక సార్లు స్పష్టమయింది. తాను కర్ణాటకలో న్యాయసలహాదారుగా ఉన్నప్పుడు గాలి జనార్దన్ రెడ్డి, యడ్యూరప్పతో పాటు అనేకమంది నేరచరితులపై కేసులు నమోదు చేసేలా చూశారని, కాని తర్వాతి కాలంలో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చిందని ప్రముఖ న్యాయవాది వికాస్ బన్సోడే చెప్పారు. దేశంలో 'రూల్ ఆఫ్ లా' తీవ్ర సవాలును ఎదుర్కొంటున్నదనడంలో సందేహం లేదని ఆయన అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నవారు, అధికార వ్యవస్థకు దగ్గరగా ఉన్నవారిపై కేసుల విచారణ ఏళ్ల తరబడి ఆలస్యం కావడం వెనుక ఎవరి హస్తం ఉన్నది? న్యాయవ్యవస్థతో సహా వివిధ వ్యవస్థల్ని ఎవరు ప్రభావితం చేస్తున్నారు? హత్యకేసుల్లో కూడా సిబిఐ అధికారులు ఎందుకు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు? దేశంలో ప్రజలకు సరైన న్యాయం జరిగేలా, నేరస్థులకు సకాలంలో శిక్షలు పడేలా, వ్యవస్థలు పనిచేసేలా చేయలేనప్పుడు స్వాతంత్ర్య అమృతోత్సవాల గురించి మాట్లాడడంలో అర్థం లేదు.

మంచి - చెడు

క్షణికావేశానికి లోను కాకు
కొనితెచ్చు నాపదలు
దూరదృష్టితో ముందుకేగు
దరిచేరవు ముప్పులు

మాయోపాయముల పన్నకు
ప్రాణాపాయము కలిగించు
నిత్యం నిజం పలికిన
నిరంతరం నేను రక్షించు

దురాలోచనలు చేయకు
దహించును కార్చిచ్చుల
దురలవాట్లకు లోను కాకు
హరించును నిప్పుల

అవాంతరాలకు అదిరిపడకు
గాలిలో మేడలు కట్టకు
పగటి కలలతో కాలం గడపకు

ఈ ఆణిముత్యపు పలుకులా చరించిన
వెలిగెదవు మాణిక్యమై జగతిన ...

- జక్కుల శివ

చెలిమి సాగు

వెళ్ళే దారిలో
వేలాడేసిన మొహాల్లో
ఎడారి ఛాయలుంటాయి
దాగివున్న గాయాలుంటాయి
నవ్వుల పువ్వులు కానరావు
నీటి చెమ్మల జాడలు కరువు
నాకెందుకు లెమ్మని దాటి వెళ్లకు

చేసేదేముందని ముందుకు సాగిపోకు
చేయందించి చెలిమి చెయ్యి
చిర్నవ్వుల్ని సాగు చెయ్యి
బృందావనమై
నీ యాత్ర విరబూస్తుంది!

- డా. డి.వి.జి.శంకర రావు,

ఏపీ సమాచార ముఖ్య కమిషనర్ గా భాషా.... కమిషనర్ గా శామ్యూల్..

వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన

కాగితసుందర్ దాస్

బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి): ఏపీ సమాచార ముఖ్య కమిషనర్ గా, కమిషనర్ గా సీనియర్ జర్నలిస్టులు నియమితులయ్యారు. ప్రధాన కమిషనర్ గా ఆర్ మహబూబ్ బాషా, కమిషనర్ గా శామ్యూల్ జనార్దన్ ల పేర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించగా... రాత్రి సమయంలో రాష్ట్ర గవర్నర్ ఆమోదించినట్లు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. కడప జిల్లాకు చెందిన భాషా పాలిత ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, వార్తా ఆపై ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి పత్రికలలో వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో విలేఖరిగా పని చేయగా.... పొన్నూరు కు చెందిన శ్యామ్యూల్ గడిచిన 20 ఏళ్లుగా జర్నలిజంలో అనేక ప్రతిష్టాత్మక అవార్డులు పొంది ప్రస్తుతం గుంటూరులో హిందూ పత్రికకు బ్యూరో గా పనిచేస్తున్నారు. వీరి నియామకం పట్ల బాపట్ల కు చెందిన బహుజన నాయకులు కాగిత సుందర్ దాస్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ రవికుమార్

కంచికచర్ల సెప్టెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి:మం డ ల పరిధిలోని గండేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నం దు నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని సర్పంచ్ ర వికుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ రష్మీ మాట్లాడుతూఅస్కారిస్ గు డ్లతో కలుషితమైన ఆహారాలు లేదా పానీయాలను తీసుకోవడం వల్ల సంక్రమణ సంభవిస్తుంది ,వీటిని ని ర్మూలించేందుకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవా లి. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు 400ఎంజీలో సగం 200 ఎంజీ మాత్రను వేసుకోవాలి. మిగతా వారు 400 ఎంజీ మాత్రను వేసుకోవాలి. మా త్రను బాగా నమలాలి. భోజనంతర్వాతవేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒకో రోజు లేదా రెండు రోజుల్లో నులిపురుగులు ఉన్నట్లయితే మల విసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయి. ఐదు, ఆరు, ఏడు నె లల గర్భిణీలకు సైతం ఈ డీవార్మింగ్ టాబ్లెట్‌లు వేసు కోవచ్చు. ఐదేళ్ల లోపు చిన్నారులకు సిరప్, ఐదేళ్ళు దాటిన వారికి మాత్రలు అందచేస్తారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు వేసుకోకూడదు. నులిపురుగులు ఉన్నవారు మాత్రలు వేసుకుంటే వికారం, వాంతులయ్యే అవకా శం ఉంది. స్వల్పంగా జ్వరం వచ్చే అవకాశముంది. అపరిశుభ్రతతో, ముఖ్యంగా పర ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి కృష్ణంరాజు కు నివాళులు అర్పించిన పరమట శ్యామ్ కుమార్

అమలాపురం(ప్రజా పాలన): మాజీ కేంద్ర మంత్రి రెబల్ స్టార్ కృష్ణంరాజు సంస్మరణ సభ అమలాపురం పట్టణ గడియార స్తంభం సెంటర్ నందు బుధవారం జరిగినది. ఈ సంస్మరణ సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుయువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి – సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ పాల్గొని కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రాజు ,పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): నూజండ్ల మండలం లోని గాంధీ నగర్ లో నిన్న అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన వీరబోయిన బాలయ్య గృహం అగ్ని కి ఆహుతి అయింది. అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో ఇళ్లు తగలబడటం చూసి చుట్టూ ప్రక్కల ప్రజలు కేకలు వేయడంతో నిద్రపోతున్న బాలయ్య కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి బయటకు వచ్చి అగ్నిమాపక సిబ్బంది కి ఫోన్ చేసి గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తేవడంతో అగ్ని ప్రమాదం పెరగకుండా నిరోదించారు. ఈ ప్రమాదంలో బాలయ్య ఇంట్లో ఉన్న సామానులు, బంగారం,నగదు అగ్నికి ఆహుతి అయిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాలయ్య కుటుంబం. లిఅగ్ని ప్రమాదం ఏలా జరిగింది అనేది ప్రశ్నార్థకంగా ఉందని సమాచారం.

జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి: టీడీపీ డిమాండ్

బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు తెలుగు యువత నిరుద్యోగ సమస్య పై చేస్తున్న పాదయాత్ర నేడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చేరింది, పాదయాత్ర లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రం అయిన అమలాపురం గడియారం స్తంభం సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది,ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చూస్తుందని వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు అయిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా చూస్తున్నారు అని అన్నారు, అనంతరం కలెక్టర్ హిమాన్సు శుక్లా కు నిరుద్యోగ సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం మాజీ శాసనసభ్యులు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అంబెద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, అమలాపురం మాజీ మునిసిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెచ్చెటి చంద్రమౌళి, రాష్ట్ర తెలుగుదేశం యువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి – సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, రాష్ట్ర ఎస్.సి సెల్ కార్యదర్శి బత్తుల సాయి, అమలాపురం నియోజకవర్గం సోషల్ మీడియా నాయకులు గంధం శ్రీను, మాజీ కౌన్సిలర్ దేవరపల్లి శాంతి కుమార్, మాజీ ఎంపీటీసీ కైరం సత్తిబాబు, తాండవపల్లి మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, పెయ్యల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణ సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

మచిలీపట్నం కలెక్టరేట్ :21 సెప్టెంబర్ ప్రజాపాలన : కృష్ణాజిల్లాలో ఖరీఫ్ సీజన్ ఎంతో ఆశాజనకంగా ఉందని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశమున్నందున సంబంధిత అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల సూచించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని స్పందన సమావేశపు మందిరంలో ఖరీఫ్ 2022–23 సంవత్సరానికి సంబంధించి వివిధ శాఖల అధికారులు , మిల్లర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి మహేష్ కుమార్ రావిరాల మాట్లాడుతూ, ఈ ఖరీఫలో నవంబర్ మొదటి వారం తరువాత మార్కెట్‌కు భారీగా ధాన్యం వచ్చే అవకాశమున్నందున, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఏ–గ్రేడ్ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ. 2,060, సాధారణ రకం ధాన్యానికి రూ. 2,040 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో 360 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి, డీఆర్డీవోకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రంలో అవసరమైన టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్, తేమను కొలిచే యంత్రాలు, డిజిటల్ కాటాలు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం సేకరణకు 40 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని మిగతా వాటిని వేరే ప్రాంతాల నుంచి త్వరితగతిన తెప్పించాలని జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కు సూచించారు. నవంబర్ మాసంలో తుపానుల ముప్పు వచ్చే అవకాశం జిల్లాకు ఉన్నందున ధాన్యం తడిచి పోకుండా పెద్ద మొత్తంలో టార్పాలిన్లు సమీకరించుకోవాలన్నారు. ధాన్యంలో 17 శాతం తేమ మించకుండా కొనుగోలు కేంద్రాలను తెచ్చేలా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశం లో జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, డీఎస ఓ పార్వతి , జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీధర్ , జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఏజెంట్లు, వేర్ హౌస్ గోడౌన్ల మేనేజర్లు , సివిల్ సప్లై కార్యాలయం, డి ఎస్ ఓ కార్యాలయం, ఎఫ్ సి ఐ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడం అత్యంత బాధాకరం

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి :తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక కీర్తిశేషులు అన్న నందమూరి తారక రామారావు గారు. దేశ చరిత్రలోనే తెలుగువారికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడానికి కృషి చేసిన వ్యక్తి తారక రామారావు గారు. అటువంటి మహనీయుడు పేరు మీద ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడం అత్యంత బాధాకరం. గత 24 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఏ ముఖ్యమంత్రైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడలేదు. 1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించడం జరిగింది. హెల్త్ యూనివర్సిటీకీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఎటువంటి సంబంధం గానీ, అనుబంధం గానీ లేదు. వైద్య విద్యార్థులకు అప్పట్లో ఏపీలో ప్రత్యేక యూనివర్సిటీ లేకపోవడంతో ఎన్టీఆర్ గారు హెల్త్ యూనివర్సిటీని స్థాపించడం జరిగింది. హెల్త్ యూనివర్సిటీ అభివృద్ధి చెందడానికి అన్ని విధాలుగా కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. ఆయన మరణాంతరం 1998లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు "యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్" గా ఉన్న పేరును "ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్" గా ప్రతిపాదించి, టిడిపి ప్రభుత్వం పేరు మార్చడం జరిగింది. వరుసగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో వైద్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం పైనే దృష్టి సారించి, అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ వచ్చారు. కానీ ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం అభివృద్ధి చెయ్యకపోగా, యూనివర్సిటీకి సంబంధించిన రూ. 400 కోట్ల రూపాయలను దారి మళ్ళించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పేరు హార్టికల్చర్ యూనివర్సిటీకి పెట్టారు. కడప జిల్లాకు "వైఎస్" పేరు పెట్టారు. అయినా టిడిపి ప్రభుత్వం ఆ పేర్లు మార్పు చెయ్యలేదు. ఎన్టీఆర్ ఒక పార్టీ ఆస్తి కాదని జగన్ రెడ్డి, వైకాపా నేతలు చెప్పారు. మరి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు మార్చి వైఎస్ పేరు పెట్టడం ఉన్మాదం కాదా? ఎన్టీఆర్ ఒక రాజకీయ నాయకుడే కాదు సంఘసంస్కర్త, దైవాంశ సంభూతునిగా తెలుగు ప్రజలు భావిస్తారు. సంక్షేమ సారథి, సామాజిక న్యాయ ప్రధాత, మహిళా యూనివర్సిటీనీ స్థాపించారు. తిరుపతిలో స్విమ్స్, బర్డ్ హాస్పిటల్ ను స్థాపించారు. తిరుపతిలో "నిత్య అన్నదానం" కార్యక్రమం ప్రవేశపెట్టడం ద్వారా అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన భక్తుల ఆకలని తీర్చి, వారి మన్ననలను పొందారు. తెలుగు గంగా, గాలేరు – నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను ప్రారంభించారు. చంద్రబాబు గారు హైదరాబాదులో బ్రహ్మానందరెడ్డి పార్క్ పెట్టారు. సంజీవరెడ్డి విగ్రహం పెట్టారు. దామోదర సంజీవయ్య పార్క్, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సెంటర్ పెట్టారు. అప్పటి ప్రభుత్వాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్టీలకతీతంగా నాయకులను గౌరవించారు. జగన్ రెడ్డి తన దోపిడీ, అరాచకాలు, మోసాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రాంతీయ, కుల చిచ్చుకు కుట్రలు చేస్తున్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని తెలుగువారి ఆకాంక్ష. అలాంటి తెలుగు వైభవ ప్రతీక ఎన్టీఆర్ ను జగన్ రెడ్డి అవమానపరచడం ద్వారా జగన్ రెడ్డి చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోతారు. జగన్ రెడ్డి ఈ దుశ్చర్యలను పార్టీలకు అతీతంగా తెలుగువారందరూ ఖండిస్తున్నారు. జగన్ రెడ్డి తన తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే తెలుగు ప్రజలు గట్టి గుణపాఠం చెప్తారు. చారిత్రక పురుషుల్ని అవమానిస్తున్న జగన్ రెడ్డి తన తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. హెల్త్ యూనివర్సిటీకి "ఎన్టీఆర్" గారి పేరును కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ తరపున కొరారు.

మూడేళ్లుగా ప్రజల ముక్కుపిండుతున్న వైకాపా ప్రభుత్వం: జి.వి.ఆంజనేయులు

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో లిబాదుడే బాదుడులి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి. వి. ఆంజనేయులు పాల్గొన్నారు. 18,21 మరియు 25 వార్డులలో తిరుగుతూ వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు తెలియజేసారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 159 కోట్లు నిధులు తెస్తే అవి పక్కన పెట్టి అనధికారికంగా చెరువు కట్టలు వెడల్పు చేసి శాశ్వత తాగునీటి పథకానికి మంగళం పాడాడు బొల్లా బ్రహ్మనాయుడు అని అన్నారు. మూడేళ్ళలో పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అంటూనే వందలో ఒకరికి సంక్షేమ పథకాలు ఇస్తూ అది గాస్,నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల నుంచే లాగేస్తోందని దుయ్యబట్టారు. లిప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ గుడిబండగా మారకుండా ఉండాలని ప్రభుత్వానికి హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండలాల్లోని టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండలో క్షుద్ర పూజల కలకలం..

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణం లోని శ్రీనివాస్ నగర్ లో క్షుద్ర పూజల కలకలం రేపాయి. దోషం పోయేందుకు జిల్లెడు చెట్టుకు తాళి కట్టించిన మాంత్రికుడు. ఒకే ఇంట్లో వరుసగా తల్లి, కొడుకు మృతి. వార్డు వాలంటీర్ బైలడుగు శ్రీనివాసరావు ఇంటికి అనుకోని క్షుద్ర పూజలు జరుగుతున్నాయి. చేతబడి చేయటం వలనే తండ్రి కోటేశ్వరరావు, నానమ్మ వెంకటమ్మ దుర్మరణం చెందారంటున్న బాధితుడు వాలంటీర్ శ్రీనివాసరావు. క్షుద్ర పూజలు స్థలంలో గరిక కుండలు, మట్టి ముంతలు, చెక్క బొమ్మలు, జిల్లెడు చెట్టుకు తాళిబొట్టు తాళ్ళుక్షుద్ర పూజలు చేయించిన వారిపై చర్యలు తీసుకొని సంఘటన స్థలంలో భూమిలో పాతిన పూజా సామాగ్రిని తీయించాలని కోరుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు.

బల్క్ మిల్క్ ని ప్రారంభించిన వల్లభ మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): బాపట్ల జిల్లా చీమకుర్తి మండలం పల్లమల్లి గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన బల్క్ మిల్క్ ప్రారంభించిన వినుకొండ పట్టణ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు మరియు వల్లభ మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు . ఈ కార్యక్రమం లో రామినేని శ్రీనివాసరావు , చింతా శ్రీధర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులకు జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకం పై రోవర్ ద్వారా శిక్షణ తరగతులు

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 21: గుడివాడ సచివాలయ కార్యదర్శులకు భూ సర్వే చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సర్వే శాఖ నిపుణులు రోవర్ ద్వారా ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. పురపాలక సంఘ కార్యాలయ ప్రారంభంలో నిర్వహించిన శిక్షణలో కమిషనర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పురపాలక సంఘ అధికారులు పాల్గొని సర్వే నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకున్నారు. గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని సచివాలయ కార్యదర్శిలకు జగనన్న శాశ్వత భూ రక్ష పథకంపై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ రంగారావు తెలిపారు. వందేళ్ల తర్వాత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ రీ సర్వే పథకానికి నాంది పలకడం మంచి విషయమని కమిషనర్ సంపత్ కుమార్ తెలియజేశారు.

ఎస్టీ మహిళా ఉద్యోగిని భవానిది ప్రభుత్వం చేసిన హత్య

అమలాపురం (ప్రజాపాలన)చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్టి మహిళా ఉద్యోగిని రొడ్డ భవాని ని చాలా అన్యాయంగా వేధింపులకు గురిచేసి బలవన్మరణానికి పాల్పడేలా దారుణానికి ఒడిగట్టిన ప్రధాన నిందితుడు వైకాపా నాయకుడు ఉప్పలగుప్తం మండల ఎంపీపీ భర్త దంగేటి రాంబాబును అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జనసేన టిడిపి పార్టీలు డిమాండ్ చేశాయి. భవానికి న్యాయం జరగాలని ఆమె మృతికి కారకులైన దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భవానీ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 20 రోజులకు చేరుకున్నాయి ఈ దీక్షలకు తెలుగుదేశం జనసేన పార్టీలు మరియు దళిత హక్కుల పోరాట సమితి ఆటో వర్కర్స్ యూనియన్ మద్దతు పలికి దీక్షకు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి అనంత కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో దళిత గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు స్వయంగా అధికార పార్టీ వైకాపా నాయకులే పేద ప్రజలు, మహిళలపై దాడులకు పాల్పడి వేధింపులకు గురిచేసి చంపేస్తున్నారని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని అందులో భాగంగానే ఉప్పలగుప్తం మండల వైయస్సార్ పార్టీ నాయకుడు దంగేటి రాంబాబు గిరిజన మహిళా భవానీని అన్యాయంగా వేధించి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు భవానిది కచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్య అని అన్నారు భవాని మృతి చెంది 80 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు దోషులను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి భవాని మృతికి కారకులైన దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు భవానికి న్యాయం జరిగేంత వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ భవాని గిరిజన మహిళ అనే నెపంతో దోషులను అరెస్టు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు ఒక నిజాయితీ గల అధికారిని భవానీని అధికార పార్టీ నాయకులు వేధింపులకు గురిచేసి చంపేస్తే ప్రభుత్వ యంత్రాంగం పోలీసులు నిందితుడు దంగేటి రాంబాబుకు వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు ఇప్పటికైనా దోషులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టి బత్తుల రాజబాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం మరచి పేద ప్రజలను మహిళలను వేధింపులకు గురిచేసి హత్యలు చేస్తుందని ఆరోపించారు అధికార పార్టీ నాయకుల వేధింపుల తాళలేక మృతి చెందిన భవాని పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ప్రధాన నిందితుడైన రాంబాబును కేసు నుండి తప్పించే ప్రయత్నాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించి భవాని మృతికి కారకులైన దోషులను అరెస్టు చేసి ఘటనంగా శిక్షించాలని భవాని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు భవాని కి న్యాయం కొరకు జరుగుతున్న ఉద్యమంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ రావు మాట్లాడుతూ అధికార పార్టీ అరాచకాలకు పేద ప్రజలు నిజాయితీ గల ఉద్యోగులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు భవాని మృతపై ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు భవాని మృతికి కారకుడైన దంగేటి రాంబాబును ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు మరొక మహిళకు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్ల రమణబాబు పెచ్చెట్టి చంద్రమౌళి అధికారి జయ వెంకటలక్ష్మి డొక్క నాథ్ బాబు చెల్లి అశోక్ చిల్లా పురుషోత్తం మాకిరెడ్డి పూర్ణిమ బత్తుల సాయి పాలమూరు ధర్మ పాల్ వేగిరాజు కృష్ణంరాజు గోడి సత్తిబాబు రాజు మందపాటి కిరణ్ చిన్నం బాల విజయరావు పులపర్తి వెంకటేశ్వరరావు పంబల నాగేంద్ర జనసేన నాయకులు ఆకుల బుజ్జి మహాదశ నాగేశ్వరరావు చిక్కాల సతీష్ సుధా చిన్నా ముత్తబత్తుల శ్రీను మరియు దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో ఉటాల వెంకటేష్ మోకా శ్రీను కొండ దుర్గారావు బొంతు రమణ రేవు తిరుపతిరావు డాక్టర్ కోట హనుమంతరావు దేవిడ్ అంబేద్కర్ సాపే రమేష్ కాశి లాజరు భవాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

హెచ్ఎంబీతో అబోట్ నూతన ఉత్పత్తులు :హెచ్ఎం



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్21:10 మంది భారతీయ పెద్దలలో దాదాపు 4 గురు కండరాల నష్టంతో బాధపడుతున్నారు . ఇది మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది . హెచ్ఎంబీ 32 పోషకాలతో కూడిన ఈ నూతన ఉత్పత్తి కండరాలను రక్షించడానికి మరియు దృఢంగా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన వైద్యపరంగా - పరీక్షించబడిన , సైన్స్ - ఆధారిత పోషకాహార సప్లిమెంట్ . క్రికెట్ లెజెండ్ , రాహుల్ ద్రవిడ్ , అబోట్ యొక్క మజిల్స్ మేటర్ ప్రచారానికి నాయకత్వం వహిస్తాడు . ఇది కండరాల ప్రాముఖ్యతపై అవగాహనను పెంచుతుంది మరియు పెద్దలలో పోషకాహార అవసరాలను తీరు వయస్సు పెరుగుతున్న కొద్దీ కండరాల నష్టం రావచ్చు . ఇది నేరుగా మొబిలిటీ , బలం , శక్తి మరియు రోగనిరోధక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది . ఇది ఇప్పుడు ప్రత్యేకమైన మరియు విశిష్టమైన పదార్థాన్ని కలిగి ఉంది - హెఎంబీలేదా పి- హైడ్రాక్సీ- బి- మిథైల్ ఇది కండరాల నష్టాన్ని నిరోధించడంలో మరియు బలం మరియు శక్తిని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది ." వృద్ధాప్యం అనివార్యం , కానీ కండరాల నష్టం మరియు బలహీనత ఉండవలసిన అవసరం లేదు , " అని భారతదేశంలో అబోట్ యొక్క పోషకాహార వ్యాపారం , జనరల్ మేనేజర్ , స్వాతి దలాల్ అన్నారు .

శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వస్తే పైన ఉన్న ఎన్టీఆర్‌గారికి నచ్చదని పేర్కొన్నారు సీఎం జగన్. నటుడిగా, రాజకీయవేత్తగా గొప్పఖ్యాతి సంపాదించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఏ పక్షాన ఉన్నా తమ తరపున ఏనాడూ ఎన్టీఆర్‌ను ఒక్క మాట అనలేదని, పైగా పాదయాత్రలో ఇచ్చిన హామీ కింద ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టామని జగన్ గుర్తు చేశారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పానని చెప్పుకునే చంద్రబాబు.. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇప్పించలేకపోయారని ఎద్దేవా చేశారు. పేదల దేవుడు వైఎస్సార్: పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి. ఖరీదైన వైద్యాన్ని పేదలకు అందించిన మానవతావాద మహాశిఖరం. ప్రాణం విలువ తెలిసిన డాక్టర్. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆరోగ్యశ్రీ పథకంతో పాటు ప్రజావైద్యం కోసం 108, 104 సర్వీసులు తెచ్చిన ఘనత వైఎస్.రాజశేఖర్ రెడ్డిదన్నారు. ఆ సమయంలో దేశం మొత్తం ఆయన గురించి గొప్పగా మాట్లాడుకుందని సీఎం జగన్ గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ విషయంలో ఆయన మీద ఎలాంటి కల్మషం లేదని, ఎవరూ అడగకపోయినా ఆయన పేరు మీద జిల్లా పెట్టామని, టీడీపీ హయాంలో ఏదైనా కట్టి ఉంటే.. దానికి ఎన్టీఆర్ పేరు పెట్టమని వాళ్లు అడిగితే సానుకూలంగా స్పందిస్తామని సీఎం జగన్ తెలిపారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ కు ఏంసంబంధం?:చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

మీకు పేరు రాదు కదా.. ప్రజలు ఛీ కొడతారు!

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి చెందిన రూ.450కోట్ల నిధులను సైతం బలవంతంగా కాజేసిన జగన్ ప్రభుత్వం.. ఏ హక్కుతో వర్సిటీ పేరు మార్చుతోంది? కనీసం స్నాతకోత్సవం నిర్వహణకు కూడా నిధులు లేకుండా చేసిన వీళ్లు ఇప్పుడు పేరు మార్చుతారా? అసలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్ఆర్‌కు ఏం సంబంధం ఉంది? దశాబ్దాల నాటి సంస్థలకు పేర్లు మార్చి కొత్తగా మీ పేర్లు పెట్టుకుంటే మీకు పేరు రాదు సరికదా.. ప్రజలు మీ దిగజారుడుతనాన్ని ఛీకొడతారు. చేతనైతే కొత్తగా సంస్థలను నిర్మించండి. ఇకనైనా ప్రభుత్వం పిచ్చి ఆలోచనలు మానుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం

చీరాల, సెప్టెంబర్ 21, ప్రజాపాలన : ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశానుసారం, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. అభిమానం అర్ధరాత్రిని మర్చిపోయిందా అన్న చందాన, పలు వార్డుల్లోనూ పలు గ్రామాలలోనూ గడపగడపకు మన ప్రభుత్వం అర్ధరాత్రి వరకు కొనసాగటం, ప్రజాధరణకు నిదర్శనంగా నిలిచింది. ఏమాత్రం అలుపెరగకుండా, ఇంచార్జ్ వెంకటేష్ నిరంతర పర్యటన ప్రజలలో అభిమానాన్ని పెంచుతుంది. చీరాల మున్సిపల్ పరిధిలోని 21వవార్డు బోస్ నగర్ సచివాలయాల పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాల్గొని, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అనంతరం వార్డులో లబ్దిదారులను కలిసి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ సమస్యలు తెలుసుకొని, సత్వరమే పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరాలున్న కరపత్రాలు పంపిణీ చేశారు. తొలుత వైసిపి నేత గోలి గంగాధర్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో కరణం వెంకటేష్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,మున్సిపల్ వైస్ ఛైర్మన్ జైసన్ బాబు, వైస్ చైర్మన్-2 శిఖాకొల్లి రామసుబ్బులు,21వ వార్డ్ ఇంచార్జి కళ్యాణ్ విజయ్ ప్రకాష్,వార్డు నాయకులు గోలి గంగాధర్,గుంటి విజయ్ కుమార్,కళ్యాణం క్రాంతి,గుంటి సుబ్బారావు,ఆర్ బి కె ఛైర్మన్ లు కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, కోంఢ్రు బాబ్జి ,బిట్ర శ్రీను,కౌన్సిలర్లు గోలి స్వాతి,మించాల సాంబశివరావు,పొత్తూరి సుబ్బయ్య,బత్తుల అనీల్,కంపా అరుణ్,తోకల అనిల్,అప్పల శ్రీనివాసరెడ్డి,మల్లి రామకృష్ణ,కట్ట చంద్ర,పండ్లూరి వినోద్ ,షేక్ మహమ్మద్,కోలా శివ,పేర్లినాని, చీరాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తులాబందు సురేష్ , బాంబే సురేష్, రియాజ్, కామినేడి రామకృష్ణ,శిఖా సురేష్,జంగా ప్రేమ్ కుమార్ ,బక్కా శివప్రసాద్ రెడ్డి,జంగిలి రాముడు,వాసిమళ్ళ బ్రదర్స్ ,ఎరిపిల్లి రమణ,అక్కల శ్రీనివాస రెడ్డి,కావూరి యదల రెడ్డి,అంకాలరెడ్డి,అద్దంకి రెడ్డి,ధనుంజయ,బుర్లమురళి,మండ గిరీష్,గడ్డం శ్రీను,కావూరి బాలకోటి రెడ్డి,యరాకుల బాపిరాజు,బొమిడి నాగరాజు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పేరు తొలగింపు సీఎం జగన్ పిచ్చికి పరాకాష్ట: తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎం కొండయ్య

చీరాల, సెప్టెంబర్ 21, ప్రజాపాలన : భారతదేశంలో తొలిసారి హెల్త్ యూనివర్సిటీ స్థాపించి, ప్రజా హృదయాల్లో దైవ సమానునిగా నిలిచిన ఘనత కేవలం ఎన్టీఆర్ కే ఉందని, అటువంటి ఎన్టీఆర్ పేరును తొలగించటం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరుకోవడా నికి నిదర్శనమని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎం కొండయ్య విమర్శించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి, వైఎస్ పేరు పెట్టుకోవడాన్ని నిరసిస్తూ, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి కొండయ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైయస్ పేరు పెట్టటానికి,ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నించటం అత్యంత హేయమైన చర్య అని ఎద్దేవా చేశారు.తెలుగు ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తొలగించి, ముఖ్యమంత్రి జగన్ తన నియంతృత్వ పోకడలను బయటపెట్టారన్నారు. రు.4 వందల కోట్ల రూపాయలు నిధులు మళ్లించడమే కాకుండా, ఎన్టీఆర్ పేరును సైతం తొలగించడం దారుణమని, భవిష్యత్తులో వైసిపి ప్రభుత్వ పతనానికి దారి తీయటం ఖాయమన్నారు. తద్వారా ప్రజలు అసహ్యించు కుంటున్నారని, రానున్న ఎన్నికలలో గుణపాఠం చెప్తారన్న విషయాన్ని గ్రహించకపోవడం, జగన్ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా వ్యర్థ ప్రయత్నాలు మానుకొని, హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించిన పక్షంలో ఆందోళనలు ఉధృతం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నియోజకవర్గ టిడిపిని నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు ను ఖండించిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీ వి ఆంజనేయులు

NTR హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు
జగన్‌రెడ్డిది తుగ్లక్ చర్య
సిగ్గు..సిగ్గు...

వినుకొండ సెప్టెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణం లో ని శివయ్య స్థూపం సెంటర్ లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు కు వ్యతిరేకంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీ వి ఆంజనేయులు నిరసనలు వ్యక్తం చేసారు. ఆయన మాట్లాడుతూ జగన్ ది తుగ్లక్ చర్య అని.. ఆంధ్రులకు స్ఫూర్తి గా ఉన్నటువంటి ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టడం దూర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్టీఆర్ పేరు మార్చాలనుకునే ఆలోచన విరమించుకోవాలి అని అన్నారు. లేకపోతే వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తామని హేచ్చరించారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కృష్ణునిపాలెంలో టీడీపీ సర్వసభ్య సమావేశం

గోకవరం సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: పార్టీ బలోపేతంలో భాగంగా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు గోకవరం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరపబడుతుంది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సారధ్యంలో జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హాజరవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అభివృద్ధిలోనూ నాయకత్వంలోనూ ముందుండే జ్యోతుల నెహ్రూ పార్టీ క్యాడర్ పై ప్రత్యేక దృష్టి సారించారు. కష్ట పడిన వారిని గుర్తించి గ్రామ, మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలో నాయకులకు పార్టీ పదవులు ఇప్పించడం జరిగింది. గుర్తింపు పొందిన నాయకులకు ఈ కార్యక్రమంలో సన్మాన, ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని జ్యోతుల నెహ్రు అన్నారు. రాబోవు కాలంలో అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనటానికి ఈ కార్యక్రమం నుండి కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల. నవీన్ కుమార్ పిలుపునిచ్చారు

ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉంచిన పేడ చెత్త దిబ్బలు తొలగించండి: మహాప్రభో

కంచికచర్ల సెప్టెంబర్ 21ప్రజాపాలనప్రతినిధి ప్రజల నివాస ప్రదేశాల్లో పేడ చెత్తా దిబ్బలు వలన అనారోగ్యం పాల వుతున్న చిన్నారులు లబోదిబోమంటున్న తల్లిదండ్రులు చోద్యం చేస్తున్న అధికారులు అందిన సమాచారం మేరకు మండల పరిధిలోని కీసర గ్రామం బిసీ కాలనీ నందు పలు చోట్ల ఖాళీ ప్రదేశాల్లో పేడ చెత్త దిబ్బలు నిల్వ ఉంచడం వల్ల దోమలు విపరీతంగా వ్యాపించడంతో పలువురు చిన్నారులు డెంగ్యూ మలేరియా తదితర రోగాల బారిన పడటంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయం పై గ్రామ సర్పంచ్ కానీ సంబంధిత అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకుపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులకుపై ఏ అధికారి కూడా ముందుగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలతో మమేకమౌతూ, నిజమైన నాయకునిగా ప్రజాదరణ పొందుతున్న వైసిపి ఇన్చార్జి వెంకటేష్

చీరాల, సెప్టెంబర్ 21, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గం పరిధిలో వైఎస్ఆర్సిపిని బలోపేతం చేస్తూ, ప్రజలందరికీ కుటుంబ సభ్యులుగా భావించి, వాడితో మమేకమవుతూ, వైయస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ప్రజాదరణను పొందుతున్నారు. వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ ఆదేశానుసారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తుండటంతోపాటు, ప్రజలలో ఒకరిగా వారి సాధక బాధకాలలో పాలుపంచుకుంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా చీరాల నియోజక వర్గ పరిధిలో,చీరాల మండలం వాడరేవు గ్రామంలో ఓ మొబైల్ షాప్ ప్రారంభోత్సవానికి వెళ్లడమే కాకుండా అక్కడ వైసిపి కార్యకర్త అనారోగ్యంగా ఉంటే పరామర్శించి నిజమైన నాయకునిగా నిరూపించుకుంటున్నారు. జిహెచ్ మొబైల్స్ అను నూతన మొబైల్ షాప్ ప్రారంభోత్సవా నికి ముఖ్యఅతిథిగా హాజరై, మొబైల్ షాప్ ను వైఎస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబుప్రారంభించారు. చీరాల మండలం వాడరేవు గ్రామానికి చెందిన, ఓసిపల్లి రాజబాబు అనారోగ్య కారణాల వల్ల, బాధపడుతున్నాడని తెలిసి, చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు, వాడరేవులోని వారి ఇంటికి వెళ్లి, ఆయన్ను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చెప్పిందే కరెక్ట్..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ఉజ్బెకిస్థాన్ వేదికగా జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం గురించి పుతిన్‌తో పరోక్షంగా ప్రస్తావించారు. ప్రస్తుత యుగం యుద్ధాలది కాదని సూచించిన భారత ప్రధాని.. ప్రపంచాన్ని ఇబ్బందిపెడుతున్న ఆహార, ఇంధన సంక్షోభాలకు వెంటనే పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన ఆవశ్యకతను రష్యా అధ్యక్షుడికి సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన వ్లాదిమిర్ పుతిన్.. సాధ్యమైనంత త్వరగా యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. దీంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శాంతి సందేశం సరైనదేనని ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వ్యాఖ్యానించారు.

అధిక కమీషన్ ఆశ చూపి ఫోన్ యాప్ మోసం

కొత్తపేటలో ఇద్దరు వ్యాపారుల నుంచి రూ.9 లక్షలు కాజేసిన వైనం

కొత్తపేట :ప్రజాపాలన ప్రతినిధి: ఎక్కువ కమీషన్ ఆశ చూపి ఒక యాప్ నిర్వాహకులు తమను మోసం చేసి లక్షలాది రూపాయలు కాజేసారని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన పలువురు ఏజెన్సీ నిర్వాహకులు ఆరోపించారు. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తపేటకు చెందిన తాటికొండ శ్రీనివాసరావు, ఉయ్యూరి రాజా కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ వ్యాపారం చేస్తుంటారు. అందులో భాగంగా మొబైల్ ఫోన్లకు రిచార్జీలు కూడా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబర్ నెలలో కొత్తపేట కి చెందిన ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి యునీ ఫోన్ అనే యాప్ ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని చెప్పాడు. ఈ యాప్ ద్వారా ఫోన్ రీఛార్జులు, మనీ ట్రాన్స్ ఫర్, డిష్ లకు రీఛార్జీలు, కరెంట్ బిల్లులు, టికెట్ బుకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా ఎక్కువ కమీషన్ వస్తుందని ఆశ చూపాడు. ఈ యాప్ రిజిస్ట్రేషన్, వ్యాపారం చైన్ లింక్ మాదిరిగా ఉంటుందని చెప్పాడు. ఈ యాప్ లో చేరడం ఉచితం అని చెప్పి వారిద్దరికీ ఐడి, పాస్ వర్డ్ క్రియేట్ చేసాడు. అయితే వారి నుంచి వ్యాపారులకు గాని, వినియోగదారులకు గాని సేవలు అందించాలంటే ముందు కొంత మొత్తం యాప్ నిర్వాహకుల అకౌంట్ కి పంపాలి. ఆ మొత్తాన్ని యాప్ లో వీరి ఖాతాలో జమ చేసేవారు. అలా సుమారు ఒక నెల పాటు సక్రమంగా యాప్ పని చేసింది. దీంతో కొత్తపేట పరిసర ప్రాంతాల చిరు వ్యాపారులకు వీరు ఐడి, పాస్ వర్డులు ఇచ్చి వారికి యాప్ ద్వారా డబ్బు జమ చేసి కమీషన్ తీసుకునే వారు. అయితే గత ఏడాది డిసెంబర్ నెలలో ఒకేసారి రూ.ఐదు లక్షలు జమ చేస్తే రెట్టింపు కమీషన్ ఇస్తారని ఈ యాప్ పరిచయం చేసిన వ్యక్తి చెప్పడంతో నమ్మిన వీరిద్దరూ చెరొక రూ.ఐదు లక్షలు అతను చెప్పిన బ్యాంకు అకౌంట్ లో వేసారు. అయితే కొద్ది రోజులకే ఆ యాప్ పనిచెయ్యడం ఆగిపోయింది. యాప్ లో ఉన్న ఖాతాలకు డబ్బు ట్రాన్స్ ఫర్ అవుతుంది కానీ ఎవరికన్నా మొబైల్ రీఛార్జి, టికెట్ బుకింగ్ వంటివి చేద్దామంటే అవ్వడం లేదు. దీంతో వీరు ఆ వ్యక్తికి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో వారు ఈఏడాది జనవరిలో కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. తాటికొండ శ్రీనివాసరావు కు రూ.5.50 లక్షలు, ఉయ్యూరి రాజాకు 3.50 లక్షలు రావాల్సి ఉంది. తాము వారి ఖాతాలో నగదు జమ చేసిన సమయంలో ఐ గాట్ సర్వీస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, హర్యానా పేరుతో కొత్త పేటకు చెందిన వ్యక్తి మీ సొమ్ముకు పూర్తి బాధ్యత తనదే అని అగ్రిమెంట్లు రాసి ఇచ్చాడని చెప్పారు. ఈ మొత్తం తమ యాప్ ఖాతాల్లో చూపిస్తున్నా వినియోగించే అవకాశం లేకుండా పోయిందన్నారు. దీనిపై యాప్ నిర్వాహకులను సంప్రదిస్తే సాంకేతిక సమస్యలు తలెత్తాయని చెబుతూ సుమారు పది నెలలుగా తమను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. రెండు నెలల పాటు ఫోన్ లో ఇలా సమాధానం చెప్పిన నిర్వాహకులు తర్వాత ఫోన్ లో కూడా అందుబాటులో లేకుండా పోయారన్నారు. దీంతో తాము సొమ్ము జమ చేసిన బ్యాంకు అకౌంట్ వివరాలు సేకరిస్తే ఆ అకౌంట్ మధ్యప్రదేశ్ బ్యాంకుకు చెందిందిగా తేలిందన్నారు. తాము దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఏడాది జనవరి నెలలో స్థానిక కొత్తపేటకు చెందిన వ్యక్తితో పాటు, విజయవాడకు చెందిన మరొక వ్యక్తిని పోలీసులు విచారించారని తెలిపారు. అయితే అప్పటి నుంచి ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేసారు. ఎక్కువ కమీషన్ వస్తుందని ఆశ పడి అప్పులు చేసి సొమ్ము కట్టామని, ఇప్పుడు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని వారు వాపోయారు. నిర్వాహకుల నుంచి తమ సొమ్ము తిరిగి వచ్చేలా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఒకే మాత్ర ... ఆరోగ్య యాత్ర

బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చిరెడ్డి పాలెం మండలంలోని అన్ని పాఠశాలల్లో నులిపురుగుల మాత్రలను విద్యా ర్థులకు పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్ తెలిపారు. డీ వార్మింగ్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఆకలి మందగించడం, కడుపు నొప్పి, కళ్ళు తిరగడం, విరోచనాలు కావడం వంటి లక్షణాలతో విద్యార్థులు తరగతి గదిలో చురుకుగా ఉండలేరని తెలిపారు. పౌష్టికాహారం లోపించడం వలన పిల్లలలో రక్తహీనత ఏర్పడుతుందన్నారు. ఎదిగే వయసులో ఖనిజ లవణాలు, విటమిన్స్ లోపించడం వలన రకరకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలందరూ సంవత్సరానికి రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 25న దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

విజయవాడ.ప్రజాపాలన ప్రతినిధి: దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 25న వన్ టౌన్ మిల్క్ ప్రాజెక్ట్ .భీమనవారిపేటలోని %ఎ% కన్వెన్షన్ సెంటర్ నందు జరగనుంది. 2021-22 సంవత్సరానికి సంబంధించి పరిపాలనా నివేదికను ఆమోదించుట, నికర లాభనష్టాలను పరిశీలించడం, 2022-23 సంవత్సరానికి సంబంధించి బ్యాంక్ బడ్జెట్ ను ఆమోదించటం సహా పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చ జరుగును. కావున బ్యాంకు ఖాతాదారులు, షేర్ హోల్డర్లు, ఋణ గ్రహీతలు తమ తమ బ్యాంకు గుర్తింపు కార్డులతో తప్పక హాజరుకావలసినదిగా కోరడమైనది.

వైభవంగా వేణుగోపాలుని కల్యాణోత్సవం

పిఠాపురం,ప్రజాపాలన ప్రతినిధి: : పిఠాపురం పట్టణంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం నందు భాద్రపద మాసంలో బహుళ ఏకాదశి పురస్కరించుకుని స్వామివారి మాస కళ్యాణ మహోత్సవం బుధవారం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యూకే కు చెందిన అప్పరి మనోహర్,పి. రమా భాస్కరరావు దంపతులు, స్థానిక విద్యా గణపతి కమిటీ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం మండపారాధన లగ్నాష్టక చూర్ణిక మహాసంకల్పం తదితర వేదమంత్రాలతో మాంగల్య ధారణ గావించారు. ప్రతినిత్యం స్వామివారికి పుష్పమాలు అందించే భక్తులు పరమేష్ అమ్ములు దంపతులు కార్యక్రమంలో పాల్గొనగా సుదర్శనము మణికంఠచార్యులు ఆలయ అర్చకులు పూజాధికాలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలలో కార్య నిర్వహణ అధికారి సిహెచ్ వి రమణమూర్తి,స్థానిక శ్రీ విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ భక్త బృందం సభ్యులు,స్థానిక బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గాంధీజీ హై స్కూల్, సుందరమ్మ హై స్కూల్, ఆర్ సి ఎం స్కూల్. జగనన్న గోరుముద్దపై తనిఖీ చేసిన కార్పొరేటర్ చటర్జీ...

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ తన డివిజన్ లో ఉన్నటువంటి స్కూలుపై అకస్మాత్ తనిఖీలు చేశారు సుందరమ్మ హై స్కూల్ లో తనిఖీలు చేసి విద్యార్థులకు స్కూల్లో బెంచ్లు ఫ్యాన్లు తగినన్ని లేవని కొద్దిరోజుల్లోనే వాటన్నిటిని సమకూరుస్తానని స్కూల్ మేనేజ్మెంట్ వారికి తెలియజేశారు. మరియు గాంధీజీ హై స్కూల్లో వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద భోజనం ఎలా ఉంది . ఈరోజు ఏం పెడుతున్నారు .ప్రభుత్వ రూల్స్ ప్రకారం మెనూ పెడుతున్నారు లేదా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. తన డివిజన్లో ఉన్న ఆర్.సి.యం స్కూల్ నందు లో పర్యవేక్షించి విద్యార్థులతోముచ్చటించారు. విద్యార్థులు ఆడుకునే ఆట వస్తువులు స్కూల్లో పార్క్ ప్రదేశాలు తిరిగి చూశారు. విద్యార్థులందరూ చదువులో ముందుండాలని స్కూల్ కి తల్లి తండ్రికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకునే విధంగా చదువుకోవాలని. స్కూల్లో మధ్యాహ్నం భోజనం ఏ విధంగా ఉన్నాయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద బాగుందా లేదా అని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ చటర్జీ అన్ని స్కూల్ దగ్గరికి వెళ్లి వంట ప్రదేశంలో భోజనాన్ని తిని పరిశీలించాడు. ప్రభుత్వం పెట్టిన జగనన్న గోరుముద్దులో పిల్లలకి ఎటువంటి లోపాలు ఉండకూడదని స్కూల్స్ ఎటువంటి అవసరాలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ పర్యవేక్షించిన స్కూల్లో హెడ్ మాస్టర్ తో చర్చించారు కార్పొరేటర్ తో పాటు. జిలాని మరియు. సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘన నివాళులర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు

సిద్దిపేట జిల్లా: సెప్టెంబర్21, (హుస్నాబాద్ నియోజకవర్గం / కోహెడ మండలం) బీసీల ఆరాధ్యదైవం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 10వ ,వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజు మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక ,తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమురంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్27న జన్మించారు. స్వాతంత్ర్యఉద్యమంలో , నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952 లో అసిఫాబాదు నుంచి ఎన్నికైన హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆతర్వాత కూడా శాసనసభ్యుడుగా నుంచి ఎన్నికైన 1997 వరకు శాసనసభ్యుడు గా కోనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త 1969,2009-12 తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత రంగానికి కూడా కృషి చేశాడు. సెప్టెంబర్21,2012 నాడు తొంభై ఏడు ఏళ్ల వయస్సులో హైదరాబాద్ లో మరణించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నా సీఎం కేసీఆర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ జన సేనా రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు సురేష్ నేత , కోహెడ మాజీ సర్పంచ్ గోరీత్యాల లక్ష్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ నేత, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి గోవిందు వేంకటేశం, పద్మశాలీ జిల్లా నాయకులు గోవిందు మనేశం,ఆకుబత్తిని రాజేశం,మాజీ అధ్యక్షుడు గాదాసు బలరాం, చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వేముల భద్రయ్య, యూత్ అధ్యక్షుడు నరాల శ్రీకాంత్ నేత, దుర్గాదేవి ఉత్సవ కమిటి చైర్మన్ వెల్ దండి సాయి, గోవిందు సాయిరాముడు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ జయరాం

నందిగామప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 12 వ వార్డు నందు ది.21-09-2022 వతేదీన బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. వార్డులో ఇంటింటి వద్ద 100% చెత్త కలెక్షన్ చేయాలని తెలిపారు. వార్డులో ఖాళీ స్థలాలు అపరిశుభ్రముగా వున్నా స్థలలను గుర్తించి స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. రోడ్డు మార్జిన్ కి ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. అంతర్గత రోడ్లను బ్రషింగ్ చేయించాలని ఆదేశించారు. వార్డులో కాలవల యందు దోమల మందు పిచికారి మరియు డే ఫాగింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ కొంగర శ్రీకాంత్ మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు గారు మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ గారు, వార్డు ఇంచార్జ్ కోమటి రవికుమార్ గారు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి... రాష్ట్ర బీసీ సంఘం నాయకులు నాయుడు యాదవ్

అనకాపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: ఓ పత్రికా ప్రకటనలో అనకాపల్లి జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ సంఘం నాయకులు నాయుడు యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి దశబ్దాల గడుస్తున్న బీసీలు అభివృద్ధిలో వెనకబడ్డారని ఆయన అన్నారు. అలాగే ముఖ్యంగా బీసీలలో రెండు మూడు సామాజిక వర్గాలు మాత్రమే సామాజికంగా రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాలైన బీసీ యువత యువకులు చట్టాలు, వ్యవస్థలు, సమాజం, పరిపాలనపై అవగాహన పెంచుకోవాలని ఆయన తెలిపారు. అలాగే యువతి యువకులు రాజకీయ లక్షణాలు పెంపొందించుకుంటూ సామాజిక బాధ్యత సేవా భావం అలవర్చుకుంటూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మీలో ఉన్న భయాన్ని వీడి నేను సైతం అని భారతదేశ పౌరుడిగా నీ కళ్ళ ముందు తప్పు జరిగిందని అనిపిస్తే ఏ స్థాయి వ్యక్తి వ్యక్తులు వ్యవస్థలు అయినా నిజాయితీగా నిర్భయంగా ప్రశ్నించినప్పుడే మార్పు వస్తుందని ఆయన అన్నారు. నేటి యువత యువకులు రేపటి భావి భారత ముద్దుబిడ్డలగా తయారవ్వాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల బీసీ యువత యువకులు మేల్కొని మీలో ఉన్న మేధాశక్తికి పదును పెట్టాలని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు నాయుడు యాదవ్ తెలిపారు.

శ్రీవారి భక్తులకు అలర్ట్..టీటీడీ టికెట్లు విడుదల..

ప్రజాపాలన ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను టీటీడీ విడుదల చేసింది. బుధవారం ఉదయం 9 గంటలకు నవంబర్ నెలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. అదేవిధంగా నవంబర్ నెలకు కోటాకు చెందిన కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, ఊంజల్ సేవ, ఆర్జిత సేవా టికెట్లను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనుంది. మొదట వచ్చినవారికి మొదట కేటాయింపు ప్రాతిపదికన టికెట్లను జారీచేయనున్నారు. ఇక ఆర్జిత సేవల లక్కీడిప్ రిజిస్ట్రేషన్లు నేడు అందుబాటులోకి రానున్నాయి. వీటితోపాటు అక్టోబర్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టికెట్లను టీటీడీ గురువారం ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

మహోన్నతమైన వ్యక్తుల పేర్లతో ఉన్న ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరు మార్చడం సరికాదు..: బొమ్మసాని

మైలవరంప్రజాపాలన ప్రతినిధి: గొల్లపూడి గ్రామం. అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద. ఆంధ్ర రాష్ట్ర తెలుగు ప్రజలు గౌరవించదగ్గ మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయాన్ని పేరు మార్చవద్దని తెలుగు తమ్ముళ్ల నిరసన... తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మసానిసుబ్బారావు మాట్లాడుతూ.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పిడి పై తన వంతు శైలితో ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు మహనీయుడు అయినటువంటి ఎన్టీఆర్ వంటి పేరుని మార్చటం రాష్ట్రానికి మంచిది కాదని గొప్ప వ్యక్తులను గౌరవించుకోవడం చేతకాని జగన్ రెడ్డిని ప్రజల అతి త్వరలో దింపబోతున్నారని బొమ్మసాని సుబ్బారావు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్. మరియు గొల్లపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసనలు పాల్గొన్నారు.

DE.WARMING DAY

జడ్పీ హైస్కూల్ శేకూరు నందు నులిపురుగు నివారణ కార్యక్రమం సందర్భంగా పిల్లలకు నట్టల మందు వేస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసరావు, ఆశా వర్కర్ బుజ్జి విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాకైతే మంచి బజ్ వచ్చింది.. మరి ఆశించిన ఫలితం దక్కేనా..?



విభిన్నమైన చిత్రాలు విలక్షణమైన పాత్రలతో వర్సటైల్ యాక్టర్ అనిపించుకున్నాడు శ్రీవిష్ణు. తన సినిమాల కోసం వేచి చూసే ఓ వర్గం ప్రేక్షకులను సంపాదించుకున్నాడు. ఇప్పుడు "అల్లూరి" అనే సినిమాతో మన ముందుకు వస్తున్నాడు. రిలీజ్ కు రెడీ అయిన ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి."అల్లూరి" సినిమాలో శ్రీవిష్ణు పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని లక్కీ మీడియా బ్యానర్ పై బెక్కెం వేణుగోపాల్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలానే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ సినిమా ప్రీ రిలీజ్ కు హాజరవడంతో కావాల్సినంత బజ్ ఏర్పడింది. బన్నీ తో ఉన్న మంచి రాపో వల్ల 'అల్లూరి' సినిమాకు సపోర్ట్ చేయమని కోరినట్లు శ్రీవిష్ణు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "నాకు పది పన్నెండు ఏళ్లుగా అల్లు అర్జున్ గారు తెలుసు. మొదట కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయం. అప్పుడు నేను యాక్టర్ కాదు అనుకునేవారాయన. 'ప్రేమ ఇష్క్ కాదల్' చేసినప్పటి నుంచి.. నన్ను పిలిపించుకొని మాట్లాడుతూ వుంటారు""మేము చాలా విషయాల గురించి డిస్కస్ చేస్తాం. కొత్త దర్శకుల గురించి.. కథల గురించి.. అతని సినిమాల మీద నా అభిప్రాయం అడుగుతారు. అతని గురించి ఏమనుకుంటున్నారో ఫీడ్ బ్యాక్ అడుగుతూ వుంటారు. నేను నిజాయితీగానే మొహమాటం లేకుండా చెబుతుంటాను""అయితే నేను ఎప్పుడు కూడా నా సినిమా కోసం ఇలా రండి అని అడగలేదు.. అడగాలి అనుకోలేదు. నేనే ఓ వర్క్ లో ఉంటే ఫోన్ ఎత్తలేను. అలాంటిది అంత పెద్ద వ్యక్తి ఇంకెంత బిజీగా ఉంటారు? అందుకే వాళ్ళని ఇబ్బంది పెట్టకూడదు అని అనుకుంటాను. కానీ ఈ సినిమాకి ప్రమోషన్స్ చాలా అవసరం. ఈ సినిమాకి నాకు కొత్త ఆడియెన్స్ కావాలి. అందుకు నా ఒక్కడి బలం సరిపోదు. టైం కూడా లేదు""అలాంటి సమయంలో బన్నీ గారు దేవుడిలా అనిపించి అతని దగ్గరికి వెళ్ళా.. 'సినిమా చాలా బాగుంది. నేను ప్రమోషన్స్ చేయలేకపోతున్నా. ఏమి చెయ్యాలో తెలియటం లేదు.. మీరు హెల్ప్ చేస్తారా?' అని అడిగా. ఆయన ఏదైనా ట్రైలర్ లాంచ్ చేస్తారేమో అనుకున్నా. కానీ ఏకంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వస్తానని అన్నారు. అది ఆయన పెద్ద మనసు. అందుకే బన్నీ గారి మీదున్న గౌరవం మరింత పెరిగింది. అలాగే నాని అన్న – రవితేజ గారు కూడా అడిగిన వెంటనే సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది" అని శ్రీ విష్ణు చెప్పుకొచ్చారు.ఓ ఫిక్షనల్ పోలీస్ క్యారెక్టర్ తీసుకొని.. వాస్తవ సంఘటనల ఆధారంగా.. పోలీసు వ్యవస్థ మరియు కొందరు పోలీసుల జీవితాల ఆధారంగా "అల్లూరి" చిత్రాన్ని తెరకెక్కించినట్లు శ్రీ విష్ణు తెలిపారు. ఈ సినిమా మీద అతను చాలా కాన్ఫిడెంట్ గా వున్నాడు. తమ మనసుకి దగ్గరైన చిత్రం కావడంతో జనాల్లోకి తీసుకెళ్లాడనికి బాగా కష్టపడుతున్నాడు.శ్రీవిష్ణు పోలీస్ రోల్ చెయ్యడం ఏంటి అని అనుకున్నవాళ్ళు అందరూ.. సినిమా చూసాక వీడేంటిరా ఇంత బాగా చేసాడు అనుకోని వస్తారని ధీమాగా చెబుతున్నాడు. ఎలా అయితేనేం శ్రీ విష్ణు తన "అల్లూరి" సినిమా చుట్టూ మంచి బజ్ సంపాదించాడని చెప్పాలి. మిగతాది ఇంక సినిమా మాట్లాడాలి. ఈ చిత్రం విలక్షణ నటుడికి ఎలాంటి హిట్ అందిస్తుందో చూడాలి.

తెలుగు మార్కెట్ పై మరీ ఇంత నమ్మకం ఏంటి ధనుష్?

తమిళ స్టార్ హీరో ధనుష్ నేనే వస్తున్న సినిమా తో వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తమిళంతో పాటు తెలుగు లో భారీ ఎత్తున ఈ సినిమాను విడుదల చేసేందుకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. తెలుగు లో ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పించేందుకు సిద్ధం అవ్వడంతో సినిమా స్థాయి మరింతగా పెరిగిందంటూ మీడియాలో చర్చ జరుగుతోంది.తమిళంలో రూపొందిన భారీ బడ్జెట్ మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ ను వచ్చే వారంలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఒక్క రోజు తేడాతో ఈ రెండు సినిమాలు రాబోతున్నాయి. పొన్నియన్ సెల్వన్ వంటి భారీ సినిమాకు పోటీగా ధనుష్ సినిమాను విడుదల చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పొన్నియన్ సెల్వన్ సినిమా పై గౌరవంతో అయినా ధనుష్ సినిమా వాయిదా వేసుకుంటాడని నిన్న మొన్నటి వరకు వార్తలు వచ్చాయి. మణిరత్నం సినిమా అయినా మరెవ్వరి సినిమా అయినా కూడా తనకు పట్టదు అన్నట్లుగా ధనుష్ తన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు.మణిరత్నం సినిమా పొన్నియన్ సెల్వన్ కారణంగా కచ్చితంగా ధనుష్ సినిమా నేనే వస్తున్న కు తమిళనాట కాస్త తక్కువగానే వసూళ్లు ఉండే అవకాశం ఉంది. కానీ ధనుష్ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లోని బిజినెస్ పై ఆసక్తిగా ఉన్నాడనే వార్తలు వస్తున్నాయి.తెలుగు లో పెద్ద సినిమాలు ఏమీ విడుదల కావడం లేదు.. కనుక ఈ సినిమా కచ్చితంగా తెలుగు లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందని ధనుష్ భావిస్తున్నాడట.తెలుగు లో ఇప్పటి వరకు ధనుష్ నటించిన సినిమాలు ఒకటి రెండు కాస్త పర్వాలేదు అన్నట్లుగా కమర్షియల్ హిట్ గా నిలిచాయి. అయినా కూడా ఈ సినిమాపై నమ్మకంతో.. తెలుగు మార్కెట్ పై నమ్మకంతో పొన్నియన్ సెల్వన్ కు పోటీ అయినా పర్వాలేదు అన్నట్లుగా విడుదలకు సిద్ధం అయ్యాడు. తెలుగు రాష్ట్రాల్ల వారం పది రోజుల సెలవులు రాబోతున్నాయి. కనుక ధనుష్ సినిమా కు ఎలాంటి స్పందన ఉంటుందో చూడాలి.

త్రివిక్రమ్.. ఈ లెక్కలో రాజమౌళి కంటే తోపే!

టాలీవుడ్ స్టార్ దర్శకుల్లో ప్రస్తుతం రాజమౌళి టాప్ లిస్టులో ఉన్నాడు అనే చెప్పాలి. కేవలం తెలుగులోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ఇప్పుడు అతను అందరికంటే ఎక్కువ స్థాయిలో పారితోషికం అందుకుంటున్నాడు. అతని సినిమాలు కూడా అంతకంతకు భారీ బడ్జెట్లో తెరపైకి వస్తున్నాయి. అయితే తెలుగు వరంగా చూసుకుంటే రాజమౌళి తర్వాత అంతటి స్థాయి ఉన్న దర్శకులలో ప్రస్తుతం సుకుమార్ పేరు ఎక్కువగా వినిపిస్తూ ఉంటుంది. ఎందుకంటే పుష్ప సినిమాతో సుకుమార్ ఫ్యాన్ ఇండియా రేంజ్ లో మొదటి సక్సెస్ అయితే అందుకున్నాడు.అయితే మార్కెట్ పరంగా చూసుకుంటే మాత్రం ఒక విధంగా త్రివిక్రమ్ రాజమౌళిని ఢీకొట్టే సత్తా ఉన్న దర్శకుడు అని చెప్పవచ్చు. రాజమౌళి భారీ యాక్షన్ ఎలివేషన్స్ తోనే సినిమాలను మరో లెవల్ కు తీసుకెళ్లాడు. అయితే త్రివిక్రమ్ కు కూడా యాక్షన్ పై మంచి పట్టు ఉంది అని చాలాసార్లు రుజువు చేశాడు. అతని సినిమాల్లో యాక్షన్ సీన్స్ తో పాటు మాటలు కూడా చాలా బలంగా పేలుతాయి. అందుకే ఆ సీన్స్ మరో లెవెల్ లో ఉంటాయిఇక ఇప్పుడు రాజమౌళి కంటే ఒక విషయంలో త్రివిక్రమ్ తోపు అని కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఎందుకంటే రాజమౌళి జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ ఇద్దరితో కలిసి చేసిన బిగ్ బడ్జెట్ ఫ్యాన్ ఇండియా మూవీ 450 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. టోటల్గా ఆ సినిమా వరల్డ్ వైడ్ గా చూసుకుంటే 1200 కోట్లను దాటింది. ఇక త్రివిక్రమ్ మార్కెట్ ను చూసుకుంటే అలవైకుంఠపురములో సినిమాతో కేవలం తెలుగు లాంగ్వేజ్ తోనే అతడు ఈజీగా 200 కోట్లు బాక్సాఫీస్ కలెక్షన్స్ అందుకున్నాడు. ఇక ఇప్పుడు మహేష్ బాబుతో దాదాపు 300 కోట్ల రేంజ్ లో మార్కెట్ జరగవచ్చు అని తెలుస్తోంది. అది కూడా ఇంకా సినిమా టైటిల్ కూడా విడుదల కాకముందే నిర్మాతలకు ఆఫర్స్ వస్తున్నాయట. అయితే త్రివిక్రమ్ మరొక అడుగు ముందుకువేసి భారీ యాక్షన్ ఎలివేషన్స్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సినిమా చేస్తే మాత్రం రాజమౌళి తరహాలోని క్రేజ్ అందుకుంటాడు అని చెప్పవచ్చు.దానికి తోడు అతని సినిమాలలో ఎమోషన్ తో పాటు డైలాగ్స్ కూడా బలంగా ఉంటాయి కాబట్టి రాజమౌళి రికార్డులను బ్రేక్ చేయడానికి త్రివిక్రమ్ కు సాధ్యమేమి కాదు. ఇక మహేష్ బాబు రాజమౌళి సినిమాకు కూడా ఇప్పుడు త్రివిక్రమ్ చేయబోయే సినిమా బిజినెస్ కొంత ఉపయోగపడవచ్చు. మరి మొత్తంగా బాక్సాఫీస్ వద్ద త్రివిక్రమ్ అంచనాలకు తగ్గట్టుగా సక్సెస్ అందుకుంటాడో లేదో చూడాలి.

ప్రముఖ కమెడియన్ గుండెపోటుతో మృతి

ప్రముఖ కమెడియన్ రాజు శ్రీ వాస్తవ గుండె పోటుతో నేడు ఉదయం మృతి చెందారు. స్టాండప్ కమెడియన్ గా సుదీర్ఘ కాలం గా ఎన్నో షో లు చేసి మంచి గుర్తింపు దక్కించుకున్న రాజు శ్రీ వాస్తవ ఇటీవల గుండె పోటుతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు.అక్కడ చికిత్స పొందుతున్న శ్రీ వాస్తవ కోలుకుంటాడని కుటుంబ సభ్యులు మరియు అభిమానులు ఎదురు చూస్తూ ఉండగా ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించి చికిత్సకు కూడా స్పందించలేదని వైద్యులు అన్నారు.నేడు ఉదయం శ్రీ వాస్తవ మృతి చెందినట్లుగా వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆగస్టు నెలలో జిమ్ చేస్తూ ఉండగా శ్రీ వాస్తవ గుండె పోటుకు గురయ్యారు. ఆయన చికిత్స నిమిత్తం జిమ్ ట్రైనర్ వెంటనే హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు. ఆయన ఆరోగ్యం అప్పటి నుండి మెరుగు పడలేదని సన్నిహితులు చెబుతున్నారు.బ్రెయిన్ డెడ్ అయినట్లుగా కూడా వార్తలు వచ్చాయి. ఆయన సన్నిహితులు మరియు వైద్యుల నుండి గత కొన్ని రోజులుగా ఎలాంటి స్పందన హడావుడి లేకపోవడంతో శ్రీ వాస్తవ కోలుకుంటున్నాడు అని అంతా అనుకుంటూ ఉన్నారు. ఇంతలోనే ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని భావించలేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజు శ్రీ వాస్తవ మృతికి ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు.

కొడుకు పేరు పెట్టి పరిచయం చేసిన స్టార్ హీరోయిన్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనమ్ కపూర్ ఇటీవలే బాబుకు జన్మనిచ్చిన విషయం తెల్సిందే. ప్రస్తుతం సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా దంపతులు తమ కొడుకు పుట్టిన ఆనందంలో ఉన్నారు.వారి యొక్క సోషల్ మీడియాలో రెగ్యులర్ గా కొడుకుకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ ఉన్నారు. తాజాగా కొడుకు ఫోటోను కూడా షేర్ చేసి ఈ దంపతులు అభిమానులతో ఆనందంను పంచుకున్నారు.ఈ బాలీవుడ్ జంట తమ యొక్క కొడుకుకి వాయు అనే పేరును ఖరారు చేసినట్లుగా పేర్కొన్నారు. సోనమ్ కపూర్ వాయు పేరు యొక్క విశిష్టతను కూడా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది.ప్రస్తుతం సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా వాయి అనే పేరుకు వారు ఇచ్చిన వివరణ గురించి కూడా చాలా మంది చర్చించుకుంటున్నారు.మా జీవితంలోకి కొత్త అర్థాన్ని నింపిన బాబుకి హనుమంతుడు మరియు భీమ్ ల యొక్క స్ఫూర్తితో వాయు కపూర్ అహూజా అనే పేరును ఖరారు చేసినట్లుగా సోనమ్ కపూర్ మరియు ఆనంద్ అహూజా లు పేర్కొన్నారు. హిందూ ధర్మం లో వాయు అనేది అత్యంత కీలకమైన పదం గా వారు ఈ సందర్భంగా అభివర్ణించారు.పంచభూతాల్లో ఒక్కటి అయిన వాయు అన్ని దేవతలకు కూడా కీలకం అన్నట్లుగా పేర్కొన్నారు. ఇంద్రుడు.. శివుడు.. కాళి దేవి ఇలా పలువురు దేవతలు కూడా వాయు దేవుడి సంబంధించిన వారే.. చెడును నాశనం చేయగలిగినంత సులభంగానే జీవులకు వాయు ప్రాణం అందిస్తుంది అంటూ సోనమ్ కపూర్ పోస్ట్ లో పేర్కొంది

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com